ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 24003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు 27.00	28.00	36.00
అర్ధసంవత్సరానికి	రు 14.00	15.00	19.00
మూడు నెలలకు	రు. 7.00	8.00	10.00
ఒక నెలకు	రు. 2.35	—	—

వివరాలకు... జనరల్ మేనేజర్, ఆంధ్రభూమి, సికింద్రాబాద్ (ఆం.ప్ర)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అంగుళాలకు కాలం అంగుళం	రు.	4.00
కంట్రాక్టు 100 అంగుళాలు 12 నెలలకు	"	3.00
కంపెనీ, బండ్లు, కొత్త రోడ్లు	"	6.00
కంపెనీ అడ్వర్టైస్మెంటు	"	4.00

అడ్వర్టయిజ్‌మెంటు మేనేజర్, ఆంధ్రభూమి, సికింద్రాబాద్ (ఆం.ప్ర) వివరాలకు

సంపుటి 4 : సంచిక 282 * సికింద్రాబాద్ 17-7-1964 శుక్రవారం * 6 పేజీలు : 7 పైసలు

త్వరలోనే రాష్ట్రంలో మరో 500 చౌకధర దుకాణాల ఏర్పాటు

మంత్రి బలరామరెడ్డి ప్రకటన: కేంద్ర కమిషన్ బియ్యం ధరలను నిర్ణయించగలదని వెల్లడి

అసెంబ్లీలో ఆహార పరిస్థితిపై చర్చకు సమాధానం

వచ్చే పంటకాలంనుండి ప్రభుత్వ వాణిజ్యం ప్రారంభించనున్నట్లు వెల్లడి

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాద్ జూలై 16

రాష్ట్రంలో మరో 5 వందల చౌకధర దుకాణాలు త్వరలో ఏర్పాటు అవుతాయని నేడు అసెంబ్లీలో వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి ప్రకటించారు

వచ్చే పంట కాలం నుండి ప్రభుత్వ వ్యాపారం పారం భించడానికి నిర్ణయించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. అందునిమిత్తం స్వతంత్రాధికార ప్రతి పత్తికల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తారని అన్నారు.

[illegible] పరిస్థితి పై రెండురోజులపాటు [illegible] ఆయన శాసనసభకు [illegible] సంఘం బియ్యం విష [illegible] తప్పక తీర్చాలని ధరలను నిర్ణ [illegible] నిర్ణయించగల అన్నారు. ఇటు రైతులకు, [illegible] వినియోగదారులకు [illegible] పుండే [illegible] ధరలను నిర్ణయించే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అభిప్రాయ భేదాలు లేవన్నారు [illegible]. గ్రామీణ ప్రాంతాలలో సరసమైన ధరలకు ఆహార ధాన్యాలను నిర్బంధంగా సరఫరా చేయడానికి 40 లక్షల రూపాయల వ్యయం అదనంగా అవసరమవడానికి అవసరమయ్యే సాధికారతను ప్రభుత్వం సమకూరుస్తున్నట్లు వ్యవసాయమంత్రి తెలియ

[illegible] వచ్చే పంటకాలంలో [illegible] లాగలదన్న ఆశాభావాన్ని రాయన.

దేశంలో ఈ వాడు నెలకొన్న ఆహార సంక్షోభం ప్రపంచ దేశాలలో భారతదేశపు ప్రతిష్ఠను గేలిచేయడానికి ఉపయోగపడుతున్నదని స్వతంత్రపార్టీ డిప్యూటీ లీడరు శ్రీ పి. రాజగోపాలనాయుడు

(మిగతా 6వ పేజీలో)

జమ్మూ సరిహద్దు చౌకీలపై పాకిస్తానీ సైనికుల కాల్పులు

జమ్మూ జూలై 16 పి. టి. ఐ

ఇక్కడికి 150 మైళ్ళ దూరాన యుద్ధవిరమణ రేఖ పై ని మేన్‌ధార్ మండలంలో నిన్న ఉదయం భారత-పాకిస్తాన్ సైనికులమధ్య 6 గంటల పాటు జరిగిన కాల్పులలో ఒక భారతీయ సైనికుడు గాయపడ్డాడు. ఇరువైపులా ఇద్దరు పాకిస్తానీ సైనికులు మరణించారు.

మేన్‌ధార్‌లోని భారతీయ చౌకీపై నిన్నఉదయం పాకిస్తానీ సైనికులు కాల్పులు జరిపి ఒక భారతీయ సైనికుడిని గాయపరిచారని, భారతీయ సైనికులు తిరుగు కాల్పులు జరుపడంతో పాకిస్తానీలు [illegible] పోయారని పడిపోతుండగా మన సైనికులు ప్రత్యక్షంగా చూశారని ఇక్కడికి అందిన సంఘటన వివరాలను బట్టి తెలుస్తున్నది

గాయపడిన మన సైనికుని దగ్గరి ఆస్పత్రిలో చేర్చారు.

ఈ నెల 12వ తేదీనాడు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో లైబ్రరీకి ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం.

విద్యా విధానం సమగ్ర పరిశీలనకు నిపుణుల కమిషన్ నియామకం

న్యూఢిల్లీ జూలై 16 (యు.ఎన్.ఐ)

దేశంలో మొత్తం విద్యాభివృద్ధిని సర్వే చేయడానికి ప్రస్తుత విద్యావిధానాన్ని సమీక్ష చేయడానికి కేంద్రప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్లు సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొఠారి అధ్యక్షుడుగా 16 మంది సభ్యులతో ఒక కమిషన్‌ను నియమించింది.

ఈ కమిషన్‌లో 5గురు విశిష్టవిద్యావేత్తలు తూడా వుంటారు. విద్యావిధానం గురించి అన్ని స్థాయిలలోనూ విద్యాభివృద్ధికి అనుసరించ దగు మార్గాలు, విధానం గురించి, విద్యకు సంబంధించిన అన్ని అంశాల గురించి ఈ కమిషన్ సమగ్రంగా పరిశీలన జరుపుతుంది

కమిషన్‌కు ప్రస్తుతానికి నలుగురు విదేశీ సలహాదారులు వుంటారు. అవసర

(మిగతా 8వ పేజీలో)

శ్రీ పి. వి. జి. రాజు ఆరోగ్యంపై అసెంబ్లీలో స్పీకర్ ప్రకటన

హైదరాబాద్, జూలై 16 పి టి ఐ.

శ్రీ పి వి జి రాజు ఆరోగ్యం విషయంలో ఆందోళన చెందనక్కర లేదని ఆయన కొంత మట్టుకు స్పృహలో ఉన్నారని, స్పీకరు శ్రీ బి.వి మల్లారెడ్డి నేడు అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నిన్న మధ్యాహ్నం శ్రీ రాజుకు చికిత్సజరుగుతున్న పోస్టు గ్రాడ్యుయేట్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ ఆస్పత్రి డైరెక్టరుతో మాట్లాడారని, నోరు తెరవడం ఆహారం రుచి గ్రహించడం, చేయిఎత్తమంటే ఎత్తడం-ఇవన్నీ చేస్తున్నట్టు తెలిసిందని ఆయన సభ్యులకు తెలియజేశారు.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, జూలై 16	
ప్రారంభ ధర	31-28
ముగింపు ధర	31-23

2 నెలలలో పందసార్లు యుద్ధ విరమణ శ్రేణిపై పాక్ అతిక్రమణ

న్యూఢిల్లీ, జూలై 16 (పి టి ఐ) (యు యన్. ఐ)

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ ఒప్పందాన్ని పాకిస్తాన్ ఇటీవల రెండు సందర్భాలలో ఉల్లంఘించినదని ఐక్యరాజ్య సమితి ప్రధాన సైనిక పరిశీలకుడు నిర్ణయించినట్టు ఇక్కడ నేడు అధికారికంగా తెలియ వచ్చింది.

పాకిస్తాన్‌కు చెందిన ఒక సైనికుడు పొరదుస్తులలో ఉన్న ఇద్దరు పాకిస్తానీయులతో కలసి గత నెల 11వ తేదీ ఉదయం 9-30 గంటల సమయంలో యుద్ధ విరమణ రేఖను అతిక్రమించి భారత గస్తీదళ సభ్యులపై సాగించిన కాల్పులు మొదట సంఘటనకు సంబంధించినవి. ఈ సంఘటన వెనువెంటనే పాక్ సైనికులు తేలికరకం మరతుపాకులు రైఫిళ్ళతో నిష్కారణంగా కాల్పులు సాగించారు. పాక్ సైనికులు దాదాపు 450 రౌండ్లు కాల్చినట్టు అంచనా. ఈ సంఘటనపై సమితి పరిశీలకులకు, ఫిర్యాదుచేయడం జరిగింది. సమితి ప్రధాన సైనిక పరిశీలకుడు దర్యాప్తుజరిపిన అనంతరం, ఈ సంఘటనకు బాధ్యత పూర్తిగా పాకిస్తాన్ దేనని నిర్ణయించారు.

ఉన్నతవిద్యను ఉమ్మడి జాబితాలోచేర్చాలని కమిటీ సూచన

న్యూఢిల్లీ జూలై 16 (యు. ఎన్. ఐ)

ఉన్నత విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చాలని శ్రీ పి ఎన్. సప్రూ నాయకత్వంలో ఏర్పడిన పార్లమెంటరీ కమిటీ సిఫార్సు చేసినట్టు తెలుస్తున్నది.

ఈ కమిటీ నివేదికను శ్రీ సప్రూ నేడు విద్యామంత్రి శ్రీ చాగ్లాకు సమర్పించారు.

అమెరికా ప్రెసిడెంట్ పదవికి రిపబ్లికన్ అభ్యర్థిగా గోల్డ్‌వాటర్

కాన్‌ప్రాన్సిస్కో జూలై 16 (ఎ పి)

అమెరికా అధ్యక్షపదవికి రిపబ్లికన్ పార్టి అభ్యర్థిగా గోల్డ్‌వాటర్ పోటీ చేస్తారు.

అభ్యర్థి నిర్ణయానికై నిన్న జరిగిన రిపబ్లికన్ పార్టి ప్రతినిధుల మహాసభలో గోల్డ్‌వాటర్‌కు పెద్ద మెజారిటి లభించింది. ఆయనతో పోటీచేసిన స్టాంటన్‌కు 214 ఓట్లు మాత్రమే వచ్చాయి గోల్డ్‌వాటర్‌కు 883 ఓట్లు వచ్చాయి మొత్తం 1308 మంది ప్రతినిధులు ఓట్లు వేసారు. రాక్‌ఫెల్లర్‌కు 114 ఓట్లు మాత్రమే వచ్చాయి

రిపబ్లికన్ పార్టి సమైక్యతకోసం, అభ్యర్థి విలియం కోసం కృషి చేయగలనని స్టాంటన్ ప్రతినిధుల సభకు హామీ ఇచ్చారు.

ఓటింగ్ ప్రారంభమైనప్పటినుండి తనకు మెజారిటి తప్పక లభిస్తుందని గోల్డ్‌వాటర్‌కు నమ్మకం కలిగింది ఎన్నిక ఫలితం ప్రకటించక పూర్వమే, ఉపాధ్యక్ష పదవికి విలియమ్ మిల్లర్ పోటీ చేయాలని తాను నిర్ణయించినట్టు గోల్డ్‌వాటర్ ప్రకటించారు.

రిపబ్లికన్ పార్టిలోని కన్సర్వేటివ్ వర్గంలో సెనెటర్ గోల్డ్‌వాటర్ ప్రథముడు ఒక్కప్పుడు అధ్యక్ష పదవికి తాను పోటీ చేయబోనని వ్రాసి చెప్పి గత జనవరి నెలలో మనకు గూర్చుకున్నారు.

గోల్డ్‌వాటర్ నిర్ణయమైనట్లు తెలియగానే బిడ్డగుర్తు పోగో ప్రతినిధులు వాషింగ్టన్ లేపారని రాయిటర్ విలేకరి తెలియ జేస్తున్నాడు. మరో నలుగురు అక్కడే ఉండి నీగ్రోలకు గోల్డ్‌వాటర్ విధానాలను ప్రతిఘటిస్తామని ప్రకటించారు.

ఉపాధ్యక్షపదవికి విలియంమిల్లర్ పోటీ

కాన్‌ప్రాన్సిస్కో జూలై 16 (ఎ పి)

అమెరికన్ ఎన్నికలలో ఉపాధ్యక్ష పదవికి రిపబ్లిక్ పార్టి అభ్యర్థిగా పోటీ చేయడానికి న్యూయార్కుకు చెందిన విలియమ్‌మిల్లర్‌ను గోల్డ్‌వాటర్ నిర్ణయించారని గోల్డ్‌వాటర్ తన్ని కార్యదర్శి నేడు ఇక్కడ ప్రకటించారు.

అసెంబ్లీకి మంత్రి సదాలక్ష్మి క్షమాపణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16

మహిళా సంక్షేమశాఖ డైరెక్టర్ వ్యవహారాలపై శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు తన "సమాధానం సరిఅయినది కానందుకు" సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి సదాలక్ష్మి నేడు అసెంబ్లీకి క్షమాపణ చెప్పుకొన్నారు.

శ్రీమతి సదాలక్ష్మి క్షమాపణ చెప్పుకొన్న అనంతరం ఈ వ్యవహారం అంతటితో ముగిసినట్టు స్పీకర్ ప్రకటించారు

సభలో ప్రశ్నల సమాధానాలనెవ్వే విషయంలో జాగరూకులై మెలగవలసిందని మంత్రులు సభ్యులందరికీ ఆయన విజ్ఞప్తి చేసారు. సభలో చెప్పే సమాధానం సరిఅయినదిగా ఉండాలనేదే తమ అభిమతమని ఆయన అన్నారు.

సరి అయినవి కాని సమాధానాలను జాగ్రత్తతో చెప్పవలసిన అవసరాన్ని మంత్రి అంతకుముందు సభలో వివరించారు. ఈ వ్యవహారం [illegible] సమీక్షించి పై నిర్ణయానికి వచ్చినట్టు స్పీకర్ (మిగతా 8వ పేజీలో)

మోటారిస్టులకు!

వర్షాకాలం వచ్చింది! వర్షాకాలం వచ్చింది!!

మీ కారును రుబ్బాసీల్ చేయించారా?

లేనివత్తంలో అది తుప్పుపట్టడం తదితర విధాలుగా పాడయ్యేంత వరకు అశ్రద్ధ చేయకండి

'రుబ్బాసీల్'

స్ప్రేయింగ్ కాంపౌండు అండర్ బ్యాడీ, లోపలి మడ్‌గార్డ్స్ ఫ్లోరింగు తలుపులను కాపాడి కారుచాలా కాలం ఉండేట్లు చేస్తుంది

ఒకసారి విన్నేయండి :-

డిఫయన్స్ ఆటో ఇంజనీర్స్

149 పత్రికనగర్ సికింద్రాబాద్

ఫోన్: 73633





ప్రత్యేకతలో చేయబడినవి:
గోర్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
భారతదేశమంతటి అట్టి పరిశ్రమలలో పెద్ద స్వదేశీయ సంస్థ

పంచాంగం
శుక్రవారం
17-7-1964

శ్రీ క్రోధినామ సంవత్సర ఆషాఢ శుద్ధ అష్టమి ఉ. 8-46 తిరిగి ఉ 5-46 వర్జ్యం మ. 2-22 బహుళ 4-4 వరకు.

ఆంధ్రభూమి
శుక్రవారం, 17 జూలై 1964

పారిశ్రామిక విధానం: "ప్రయారిటీలు"

గుంటూరు మునిసిపాలిటీ కొత్త భవనాల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి కాక మరి యిద్దరు మంత్రులు హాజరైనారు. సహజంగా సన్మాన పత్రాలు సమర్పించబడ్డాయి. సన్మానానికి సమాధానంగా ప్రసంగిస్తూ మంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు ఒక విషయాన్ని ప్రస్తావించినట్లు వార్త వెలువడింది. ఆ ప్రాంతంవారు సినిమా థియేటర్ల నిర్మాణాన్నీ, హోటళ్ల వ్యాపారాన్నీ చేపట్టడంకన్న పరిశ్రమల స్థాపనకు ఎక్కువ ప్రాధాన్యం యివ్వడం అభిలషణీయ మన్నారట.

మంత్రిగారు ఆ మాట యథాలాపంగా అనిఉంటారు. ఆయన అభిప్రాయంలో కొంత సత్యం లేకపోలేదు. స్థూలంగా చూస్తే కోస్తా జిల్లాలలో ఆ పోకడ ఎక్కువగా కనిపిస్తుంది. రాష్ట్రంలో తక్కిన ప్రాంతంకన్న అక్కడ బహుళంగా సినిమా థియేటర్లూ, హోటళ్లూఉన్నాయి. ఆర్థిక శాస్త్రంలో చెప్పే "డిమాండునుబట్టి సప్లయి"— అనే సూత్రాన్ని అనుసరించి ప్రజలకు ఆ రెండూ ఎక్కువగా కావాలికనుక ఆ వ్యాపారాన్నే పెట్టుబడిదారులు చేపడతారు. సత్వర లాభార్జనకు ఆ రెండింటిలోనూ ఎక్కువ అవకాశముంది. పెట్టుబడి పెట్టిన తరవాత లాభాలకోసం దీర్ఘకాలం వేచియుండాలంటే, అటువంటి బాటిట్ల పెట్టుబడిదారులు అంతగా ఆసక్తి చూపరు.

అదీకాక సినిమా కూడా ఒక భారీపరిశ్రమ అని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, ఆర్థిక సహాయం చేయడానికి యిటీవల ఉదారమైన విధానాన్ని ప్రకటించింది. తత్ఫలితంగా అందరూ సంతోషించారు. పరిశ్రమ వృద్ధిచెందుతున్నపుడు దానితోపాటు థియేటర్ల సంఖ్య పెరుగుతుంది. రెండింటికీ అన్యోన్యాశ్రయం ఉంది. ఇక హోటళ్లు అంటామా, పట్టణ జీవిత విధానంలో అవి అంతర్భాగం. వినోదమూ, ఆహారమూ, పానీయాలూ (కాఫీ టీ వగైరాలు) మానవుడిని అవలీలగా ఆకర్షిస్తాయి. ఐతే— సినిమాలవల్ల మానవుడి మానసిక ఆరోగ్యమూ, హోటళ్లవల్ల శరీర ఆరోగ్యమూ ఎంతవరకూ మెరుగుపడుతున్నాయంటే— అది వేరే విషయం. ఆధునిక నాగరిక జీవనంలో ప్రాథమిక అవసరాలు ఎన్నెన్నో పెరిగిపోతున్నాయి. అది సహజం; అనివార్యం.

కాని మంత్రి శ్రీ చెన్నారెడ్డిగారి అభిప్రాయాన్ని వేరొక దృక్పథం నుండి అర్థం చేసుకోవాలి. అందులో చాలా సత్యం ఉంది. ప్రణాళికా బద్ధంగా ఆర్థికాభివృద్ధి కోసం జాతీయ సంపదనూ, వివిధ రంగాలలో ఉత్పత్తి పెంచడంకోసం జాతి ఎంతో శ్రమపడుతున్న యీ తరుణంలో "ప్రయారిటీస్" ఎలా ఉండాలి అభ్యమైన సదనము అను, ధనసంపదను ఫలవంతంగా అత్యవసర కార్యక్రమాలతో ఎలా వినియోగించాలి. పది ముందు పది వెనుక అనే విషయాలను మనస్సులో పెట్టుకుని ఆయన మాటాడారు. సమగ్ర దృష్టితో ఆయన ఆలోచిస్తున్నందుకు అభినందనీయులు.

మన రాష్ట్రానికి ఆయన ఆర్థిక మంత్రి కనుక, యీ విషయాన్ని యథాలాప ప్రసంగంతో విడిచిపెట్టక, మరి కొంచెం ముందుకు వెళ్లి, క్రియాత్మకంగా కొంత కృషి చేస్తే రాష్ట్రానికి మేలుచేయగల్గుతారు. దేశంలో రాష్ట్రంలో, పారిశ్రామికాభివృద్ధికి కావలసిన మూలవస్తువుల కొరత చాలా ఉంది. ఉదాహరణకు ఉక్కు, సిమెంటు, ఇనుము, విద్యుచ్ఛక్తి వగైరాలు. లభ్యమైన మేరకు వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి? మౌలికమైన అభివృద్ధికి ఉపకరించే పరిశ్రమలకు వినియోగించాలా, లేక విలాస వినియోగ వస్తువుల తయారీకోసం ఖర్చుపెట్టాలా— అనేవి ప్రశ్నలు. బహుశా చెన్నారెడ్డిగారు యీ సమస్యగురించే ఆలోచిస్తున్నారనుకుంటాము.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్లానింగ్ విధానంలోనే ఎగుడుదిగుడులున్నాయి. ప్రభుత్వ రంగమనీ, ప్రయివేటు రంగమనీ అంటారుగాని ఉత్పత్తులలో ఏది ముందు ఏది వెనుక అనే "ప్రయారిటీస్" లేకండా పోయాయి. ఉన్నప్పటికీ అని అడుపు తప్పాయి. పారిశ్రామిక విధానమే అవకతవకగా ఉంది. మార్కెటు నిండా విలాస వస్తువులు కొల్లలుగా లభిస్తాయి. అత్యవసర పరిశ్రమలకు ఉక్కు, సిమెంటు, ఇనుము, విద్యుచ్ఛక్తి వగైరాలు దొరకవు. అలాగే వ్యవసాయాభివృద్ధికి గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా కార్యక్రమాలు కుంటువడతాయి. కోట్లకొలదీ ధనం వెచ్చించి విదేశాలనుండి ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకుంటాము. ఉత్పత్తి తగ్గినా ఫరవాలేని విలాసవస్తువుల ఫ్యాక్టరీలకు సమృద్ధిగా విద్యుచ్ఛక్తి లభిస్తుంది.

బ్రిటన్ వంటి క్యాపిటలిస్టు దేశంకూడా రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రయివేటు పరిశ్రమలకు "ప్రయారిటీస్" విధించి విలాసవస్తువుల ఉత్పత్తిని కంట్రోలుచేసి, అత్యవసరమైన వాటికి ప్రాధాన్యం యిచ్చింది ఉన్న వనరులను ముఖ్యపరిశ్రమలకు పొదుపుగా వాడింది కాని విలాస వస్తువులమీద వృథా చెయ్యలేదు. సోషలిస్టు ప్లానింగ్‌లో కూడా యిప్పుడున్న అవ్యవస్థను ఎవరూ సహించరు. మన విధానం సోషలిజమూ కాదు, క్యాపిటలిజమూ కాదు. రెండింటిలోని దుర్గుణాలనూ తెచ్చిపెట్టిన ఒక విచిత్ర విధానం. అందుకనే తిండి, బట్ట, గృహవసతి మొదలైనవి కరువై విలాసవస్తువుల సమృద్ధి ఏర్పడే అధిక ధరలనూ, ద్రవ్యోల్బణాన్నీ తెచ్చిపెట్టింది.

రాజకీయ పర్యావలోకనం

మహిళాసంక్షేమశాఖ వ్యవహారాలు: విమర్శలు

మహిళా సంక్షేమశాఖ డైరెక్టరేట కార్యకలాపాలపై శాసన సభలో తరచుగా విమర్శలకు వెనకబడియున్న జిల్లాలు ఉండి ఉంటాయి. ఆలాగే రోజులుగా ఈ శాఖ అవకతవకగా నడుస్తున్నదనే అపవాదు కర్షాన్నిగా వింటున్నాము. విచారణసంఘం వేయ్యవలసివచ్చిందంటే పరిస్థితులు ఎంత దిగజారి పోయాయో ఊహించుకో వచ్చు.

స్వాతంత్ర్యానికి పూర్వం శ్రీమతి పొణకాతాల నాయుడుగారిచే ప్రారంభించబడి, ఉమ్మడి మద్రాస రాష్ట్రంలో ఈ శాఖ ఛాలా కట్టుబట్టంగా నడచింది. తర్వాత కుమారి జమునాబాయిగారి అధ్యక్షతన ఆంధ్రలోను, విమ్మట ఆంధ్రప్రదేశ్‌లోనూ సమర్థవంతమైన శాఖ అని పేరు వడసింది. తెలంగాణాలోని అన్ని జిల్లాలకు ఈ శాఖ విస్తరించింది అదనంగా అనేకమంది స్త్రీలకు ఉద్యోగావకాశాలు కల్పించబడ్డాయి. జమునాబాయిగారు ఢిల్లీ వెళ్లిన అనంతరం కుమారి శకుంతలగారు డైరెక్టరుగా ఈ మహిళా సంక్షేమశాఖ నడుస్తున్నది వీరి నడవడి కొన్నాళ్లు శాస్త్రీయంగా వుంటూ, తర్వాత స్థిరీకరించారు. వీరు అడుగు పెట్టినప్పటి నుండీ ఈ శాఖలో వైపుణ్యం తగ్గి, పటుత్వం క్షీణించి, అసలు ఈ శాఖనే ఎత్తివేయాలన్నంత అభిప్రాయానికి శాసిచ్చారు. పరిపాలనలో విపరీతమైన అవకతవకలు జరిగిలు చెయ్యటం, చేసినవి రద్దుచెయ్యటం, శాస్త్రీయంగా అవటం, కొంచెం పైకి వెళ్ళేవారికి అవకాశాలు యివ్వకపోవటం వంటివి జరిగినయ్. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులనే పాతరు చెయ్యకుండా, నిబంధనలు చేసిన వందల్నాళ్లు లేకపోలేదు. పోనీ పరిపాలన అలావుంచి, మహిళలలో చైతన్యం తీసుకురావటానికి ప్రత్యేకకృషి ఏమైనా జరిగిందా అంటే అదీకనవడదు. శాఖేలు నడకలేవు.

అసలు ఈ శాఖనే కష్టతరమైనది. ఇదమిత్థమని ఇతరులకు చూపలేనిది. మహిళాభివృద్ధికి పథకాలు వేసి, గ్రామాలలోనిస్త్రీలలో సమస్త కార్యాలకలిగించేటట్టు పనులు అల్లిక, చేతివృత్తులలో తర్ఫీదు నివ్వి, సమాజసేవ నేర్పించి, సాంఘిక జీవిత కార్యక్రమాలు నిర్వహించే తర్వాతనూ చేలాధివ్యర్థలో మహిళలు కూడా తమ కర్తవ్యాన్ని నిర్వహించేటట్లు చెయ్యటం ఈ శాఖ కర్తవ్యం గ్రామాలలో పథకాలు ప్రారంభించటమేగాని తర్వాత సంగతి పట్టదు. ఉద్యోగరిత్యా ఉత్సాహం లేకపోవటం యిందుకు కారణం అదీగాక ఒక ప్రాంతంలో స్త్రీలలో చైతన్యతీసుకురావాలంటే ఆయా జిల్లా స్త్రీ జనాభ్యుదయ శాఖాధికారిణులు, తదితర లోపిస్త్రీలలో నన్నిహిత సంబంధం పెట్టుకోవాలి. పరిచయాలు సరిగా ఆరగకముందే నిలదొక్కుకొని పథకాలు ప్రారంభించక పూర్వమే. పరిపాలన అనే కుంటిసాకుతో ఇష్టమొచ్చినట్లు బదిలీలు చేస్తుంటే పనులెలాసాగుతయ్? కొత్త ఉద్యోగినులు రావటం, మళ్ళీ అంతా మొదలెత్తుకొనటం జరుగుతున్నదైగా బదిలీలు చేసేటప్పుడు పూర్వాపరాలు చూడాలి. రాగద్వేషాలతో చేస్తే అనేక అనర్థాలు వస్తాయి. ఎడుకోసనులు వస్తున్నారు. స్త్రీ జనాభ్యుదయ శాఖాధికారిణి గారంటే, స్త్రీ సంక్షేమం ప్రధానంగా పెట్టుకోవాలి. నాలుగు సంవత్సరాల్లో నలుగురు జిల్లా అధికారులను మార్చిన ఉదంతం ఉంది. ఇది ఒకే జిల్లాలో జరిగింది. ఆ జిల్లాలో యింకేమి పనులు జరుగుతయ్.

సమాజవికాస పథకాలు ప్రవేశపెట్టినతర్వాత, ప్రతి బ్లాక్‌లో ఒక ముఖ్య సేవిక గ్రామాల్లో గ్రామ సేవికలు వుంటున్నారు. స్త్రీ జనాభ్యుదయ శాఖ తలపెట్టిన కార్యక్రమమే వారూ చేపడుతున్నారు విశేంద్రీకరణ విధానంలో గ్రామ, సమితి స్థాయిలో ఎక్కువపనులు జరిగే అవకాశంవున్నది. అలాంటప్పుడు స్త్రీ జనాభ్యుదయం పేరుతో ఒక ప్రత్యేక రాష్ట్ర స్థాయి డిరెక్టర్ స్థాయిలో శాఖ అనవసరం వస్తుతం ఈ శాఖలో వున్న చాలా దరిద్రమయా నమితి. గ్రామాలకు విలియోగించుకోవచ్చు కనుక ఈ శాఖను ఎత్తివేయటం ఉత్తమం. ఒక్క మార్పుతో రెండు పనులు జరగుతయ్.

స్త్రీలలో చైతన్యం వ్యవస్థీకరంగా జరగాలి. దీనికి బచ్చికంగా పనిచేసే సంస్థలు ఉపయోగిస్తారు ఉదాహరణకు దుర్గాబాయి దేశ్‌ముఖ్ గారి అధ్యక్షతన అనేక పథకాలు నడుస్తున్నయ్. ప్రభుత్వ సహాయం సమకూరుతే మిగిలిన విషయాలలో ప్రభుత్వ వత్తిడి లేకుండా నడపగలిగిన సంస్థలు జాగా వుంటే అవకాశం హెచ్చు అక్కడ పాలనా జాప్యం. అధికారుల దౌష్ట్యం వుండదు స్వచ్ఛంద కార్యక్రమాలలో బాగా కాలాల మీద చూపాల్సిన పని స్వాధీనం అదే ప్రభుత్వ అధ్యక్షతన నడిపితే పని జరిగినా జరగకపోయినా పైకు పెరుగుతాయి. రిపోర్టులు జాస్తి పనంతా జరిగినట్లే కాగితాలమీద వ్రాసి వుంటుంది. డబ్బు ఖర్చుపుతూనే వుంటుంది. కాని యిదంతావృథా బూడిదలో పోసిన పన్నీరు, పైగా స్త్రీ జనాభ్యుదయానికి తగిన సాంఘిక దృక్పథం కలిగించే శిక్షణ యివ్వకపోవటం ఒక పెద్ద లోపంగా కనిపిస్తున్నది మిగిలిన శాఖలవలెనే యిదీ నడుస్తున్నది

ఈ కారణాలదృష్ట్యా ప్రభుత్వ శిక్షణ కర్తవ్యాలు యివి: (1) రాష్ట్ర స్త్రీ జనాభ్యుదయశాఖను రద్దుచేసి, అందలి ఉద్యోగస్థులదాన్ని పంచాయతీ రాజ్ శాఖలో కలపాలి.

(2) లేదా రాష్ట్ర స్త్రీ సంక్షేమ శాఖను స్వచ్ఛందమైన సంస్థగా రూపొందించి, సమర్థవంతమైన డైరెక్టర్‌ను నియమించి, ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తూ, యితర విషయాల్లో జోక్యం కల్పించుకోవటం మానాలి.

(3) ప్రస్తుత స్త్రీజనాభ్యుదయశాఖ డైరెక్టర్ వ్యవహారాలపై జరిపిన విచారణ నివేదిక బయట పెట్టి తగిన చర్య తీసుకోవాలి.

ఎన్. భూలపాణి

చైనాతో బాహాబాహీ తేల్చుకోవడానికి రష్యా నిర్ణయం

మాస్కో, జూలై 16 (ఎ పి.)

కమ్యూనిస్టు సైద్ధాంతిక విషయాలపై ఎవరివైపు ఖరిని అధికసంఖ్యాకులు సమర్థిస్తున్నారో వారు కొనే సమితి మరిట్టి జాతీయంలకు దూరంగా వెంటనే ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభను ఏర్పాటుచేయాలని అభిలషిస్తున్నట్టు సైనాకు రష్యా తెలిపింది.

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభను వెంటనే ఏర్పాటు చేయాలనే సూచనను సుత్రప్రాయంగా అంగీకరించవలసినదని పెకింగ్‌ను రష్యా కోరింది.

గత మే 7వ తేదీన సైనా ప్రభుత్వం లేఖను సమాధానంగా గత నెల 15వ తేదీన పంపిన సమాధానంలో రష్యా పైవిధంగా కోరినట్టు "కమ్యూనిస్టు పత్రిక పేర్కొన్నది.

సైనా పాలకులు, పాలక్షపక పోయినా కూడా ఈ మహాసభను ఏర్పాటుచేయడానికి కృషిచేస్తే సమ్మవాలు చేస్తున్నట్టు ఈలేఖలో వ్యక్తమవుతున్నది.

29, 30 తేదీలలో కార్మిక వ్యవహారాల మహాసభ

న్యూఢిల్లీ, జూలై 16

భారత కార్మిక వ్యవహారాల మహాసభ శాఖలకు 22వ సమావేశం ఈనెల 29, 30 వ తేదీలలో బెంగుళూరులో జరుగుతుంది. ఈ సమావేశానికి ముందు 28వ తేదీన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రుల సమావేశం, 27వ తేదీన పబ్లిక్ రంగంలోని వివిధసంస్థల అధిపతుల తృతీయ సమావేశం జరుగుతాయి.

బెంగుళూరులో జరిగే సమావేశంలో ఇతర అనేక విషయాలతోపాటు భారత కార్మిక మహాసభ శాఖలకు 21వ సమావేశం నిర్వహణాలపై ఇంతవరకు తీసుకొన్న చర్యలనుగురించి, పారిశ్రామిక సంస్థలలో సహకార సంఘాలు, కార్మికోపాయ వెలకోల్పడానికి సంబంధించిన పథకంక్రింద సాధించిన ప్రగతినిగురించి చర్చిస్తారు.

కుటుంబ నియంత్రణ ప్రచారోద్యమ కార్యకర్తల సమావేశం

న్యూఢిల్లీ, జూలై 16

కుటుంబ నియంత్రణ ప్రచారోద్యమ కార్యకర్తల అఖిలభారత సమావేశాన్ని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు. శ్రీ అశోక్ మెహతా యీ నెల 17వ తేదీ శుక్రవారం నాడు ప్రారంభిస్తారు. న్యూఢిల్లీలో మూడు రోజులపాటు జరిగే యీ సమావేశం కుటుంబ నియంత్రణ విస్తృత కార్యక్రమాన్ని గురించి. అందులో ప్రచారోద్యమ గౌరవ కార్యకర్తలు పహించదగు పాత్రను గురించి చర్చలు జరుగుతాయి.

రాష్ట్రాల కుటుంబ నియంత్రణ శాఖోద్యోగులూ, కుటుంబ నియంత్రణ కేంద్రాల అధికారులూ యీ చర్చలలో పాల్గొంటారు.

ప్రణాళిక సంఘం సభ్యులు డాక్టర్ వి.కె.ఆర్.వి. రావు యీ నెల 19వ తేదీ ఆదివారంనాడు యీ సమావేశంలో ప్రసంగిస్తారు.

వర్షాలమూలంగా ఏర్పడే చిక్కుల తొలగింపునకు నగర సహాయక దళం

హైదరాబాద్, జూలై 16 (ఎ. యస్. యస్.)

వర్షాలు కురవడం ప్రారంభమయిన దృష్ట్యా రోడ్లకు అడ్డంగా విరిగి పడిపోయే చెట్లను తొలగించడానికీ, పడిపోవడానికి సిద్ధంగావున్న భవనాలను నడగొట్టేందుకూ, రోడ్లపై ఏర్పడే అడ్డంకులను తొలగించేందుకూ, ఇతర చిక్కులలో సాయపడేందుకూ, నగర మునిసిపల్ కార్పొరేషన్ ఒక అత్యవసర సహాయక దళాన్ని ఏర్పాటు చేసింది. ఈ దళం ఈనెల 18 నుండి పని చేయడం ప్రారంభించింది.

ఈ దళం కార్యాలయాన్ని దారుల్ షఫాయద్ద కల నగర ఇంజినీర్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈకార్యాలయం టెలిఫోన్ నంబర్. 46111.

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ పరిషత్ సాధించిన ప్రగతి

(అఖిలభారత పంచాయతీ పరిషత్తు వార్షిక మహాసభ బెంగుళూరులో 18, 19 తేదీలలో జరుగనున్నది. అఖిలభారత పంచాయతీ పరిషత్తుకు అనుబంధ సంస్థయగు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్తు ఇటీవలకు సాధించిన కార్యక్రమాలను యీ వ్యాసంలో సమీక్షిస్తున్నది ... సంపాదకుడు)

"గ్రామాలలో ప్రజా సామర్థ్యాన్ని ఇనుమడింపజేయాలి. ప్రతి కార్యం ప్రజల్లో పేళ్ళు పాతుకోవాలి ప్రజల హృదయాలను చూరగొనని ప్రయత్నం విఫలం కాగలదు ప్రజలు పునాదివంటివారు. ప్రజలకు స్వేచ్ఛ, అధికారం ఇచ్చినప్పుడే పంచాయతీరాజ్యం ఫలప్రదం కాగలదు." అని మన ప్రియతమ నాయకుడు జవాహర్‌లాల్ నెహ్రూ ప్రబోధం అనుసరించియే పంచాయతీరాజ్యం మన దేశంలో ప్రారంభింపబడినది. గ్రామ ప్రాంతాలలో ప్రజా సామర్థ్యాన్ని ఇనుమడింపజేయటానికే సమగ్రాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖలు ఉద్భవింపబడినవి పరిణామశీలమైనదనీ గొప్పదనీ చెప్పుటకు, అది సామాన్యమానవునకు ఎంత వరకూ, ఏ విధంగాతోడ్పడును అనేదే ప్రధానమైనవిడి ప్రజాస్వామిక సోషలిజాన్ని సాధించుటకొరకే ప్రభుత్వం వివిధ ప్రణాళికలను రూపొందించి అమలుచేస్తున్నది. దేశసమస్యా పరిష్కారాలకు విశ్లేషణలో ఒక దృక్పథాన్ని గైకొని ప్రయత్నించడమే ప్రణాళికా రచనలకు లక్ష్యం. ఈ లక్ష్యసాధనకు పంచాయతీరాజ్యం ఒక సాధనంగా గైకొనబడి అమలు చేయబడినది.

అఖిల భారత పంచాయతీ పరిషత్

ప్రజాస్వామ్యం గ్రామాల్లో వేళ్లు పాతుకపోయి స్వరాజ్య భావము ప్రజలకు పన్నిహితంగాకలియుటద్దేశంతో పంచాయతీ ఉద్యమ నాయకులు ఆరేండ్ల క్రిందట అఖిలభారత పంచాయతీ అను సంస్థను ఏర్పాటుచేశారు. చట్టబద్ధమైన సంస్థలను ఏర్పాటు చేసినంత మాత్రమునే స్వపరిపాలనాశక్తి, స్వీయాభివృద్ధికి కృషి ఫలింప సేవని గ్రహించడం జరిగింది. కనుక చట్టరీత్యా ఏర్పరచబడిన సంస్థలకు సాయపడుటకుగాను అనధికార వ్యక్తులలో కూడిన సంస్థ అవసరమని గుర్తింపబడి అఖిలభారత స్థాయిలో ఈ సంస్థ నెలకొల్పబడినది. అఖిలభారత పంచాయతీ పరిషత్తు యొక్క ముఖ్యమైన ఆశయాలు, లక్ష్యాలు ఇవి 1. గ్రామ పంచాయతీలు సమితులు జిల్లా పరిషత్తులు తమ అనుభవములను, ఇబ్బందులను పరస్పరం తెలిసికొని విచారించి తద్వారా ప్రయోజనములను పొందుటకు వీలు కల్పించుట 2. పంచాయతీ రాజ్‌కు సంబంధించిన విజ్ఞానమును ప్రజలలో పెంపొందించుట. 3. పంచాయతీరాజ్ సంస్థలలోని ఉద్యోగులకు, సభ్యులకు అవసరమైన సమాచారము, సూచనలు ఇచ్చి సహాయపడుట (4) పంచాయతీరాజ్‌కు సంబంధించిన సారస్వతమును పరిశోధించుట (ప్రయోగాత్మకంగాకూడా)(5) పంచాయతీరాజ్‌కు సంబంధించిన పారభ్యతమును తయారు చేయించి ప్రచురించుట (6) పంచాయతీరాజ్ జయప్రదమగుటకై ప్రభుత్వముతోసహకరించుట మున్నగు లక్ష్యములను చెరవేర్చుటకు పరిషత్ పక్షమున తీవ్రమగు కృషి జరుపబడుచున్నది. ఈ సంస్థకు అధ్యక్షులు సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్. అన్ని రాష్ట్రాలలోను ఈ సంస్థకు అనుబంధ సంస్థలు ఏర్పడి పనిచేయుచున్నవి. ఇప్పటికి ఈ పరిషత్ పక్షమున మూడు మహాసభలు జరుపబడినవి. వాల్లవ మహాసభ 18 19 తేదీలలో బెంగుళూరులో జరుగనున్నది. ఈ మహాసభలో పంచాయతీరాజ్‌కు సంబంధించిన అనేక విషయములు చర్చింపబడనున్నవి. అందు ముఖ్యంగా ఇటీవల ఢిల్లీలో జరిగిన పంచాయతీరాజ్, సహకార రాష్ట్ర మంత్రుల సమావేశంలో సూచింపబడిన అంశములు చర్చలోకి రాగలవు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖవారు ఏర్పరచిన పంచాయతీరాజ్ గ్రామసభ కమిటీ, న్యాయపంచాయతీ సమర్పించిన నివేదికలు కూడ చర్చింపబడగలవు.

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ పరిషత్

అఖిలభారత పంచాయతీ పరిషత్తుకు అనుబంధ సంస్థగా మనరాష్ట్ర పంచాయతీ రాజ్ పరిషత్తు 1963 సంవత్సరం జనవరి రెండవతేదీన ఏర్పడినది రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థలను అభివృద్ధిపరచుట తద్వారా ప్రజల ఆర్థిక స్థోమతను పెంపొందించుట ప్రజలలో స్వయం సహాయమును అభివృద్ధి పరచి జీవనప్రమాణమును పెంచుట. పంచాయత్ పత్రికను ప్రచురించుట మున్నగు ప్రధానాశయాలతో ఈ సంస్థ ప్రారంభించబడినది. ఇందు జిల్లాసంస్థల ప్రతినిధులు. అన్ని జిల్లాపరిషత్ చైర్మన్లు ప్రభుత్వముచే నియమింపబడినవారు కొందరు సభ్యులుగాఉన్నారు ఈసంస్థకు శాసనసభ సభ్యులును, ఇంతవరకు ఖమ్మం జిల్లాపరిషత్ అధ్యక్షులుగా పనిచేసిన శ్రీ బి. లింగం వెంగళరావు అధ్యక్షులు. శాసన సభ్యులు శ్రీ కాట్రం శ్రీరామమూర్తి ప్రధాన కార్యదర్శి శ్రీ పి రమణారెడ్డి, శ్రీ బూరగడ్డ నిరంజనరావు ఇద్దరూ కార్యదర్శులుగా పనిచేస్తున్నారు. ఆఫీసు సెక్రటరీ పదవిని శ్రీ టి. వి. రత్నాకరరావుని నియమించినారు. శ్రీ దొడ్డా శ్రీరామరెడ్డి "పంచాయత్" పత్రికకు ముఖ్యసంపాదకులుగా వ్యవహరిస్తున్నారు కార్యనిర్వాహక వర్గంలో పదకొండు మంది సభ్యులు గలరు. మూడు ఉపసంఘములు పనిచేయుచున్నవి రాష్ట్రంలో గల ఇరవై జిల్లాలలోను జిల్లా పంచాయతీరాజ్ పరిషత్తులు ఏర్పాటు చేయబడినవి. ఈ సంస్థ స్థాపించి పదాది రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధములా సహకరించి ప్రోత్సహించుచున్నది. ఈ సంస్థ స్థాపనకు ముఖ్యకారకులు అప్పటి పంచాయతీరాజ్ శాఖా మాత్యులు ఇప్పుడు ఆర్థిక శాఖను నిర్వహిస్తున్న డాక్టర్ యం. చెన్నారెడ్డి. ఈ పరిషత్తు ఇప్పటివరకు నిర్వహించిన కార్యకలాపాలు.

పంచాయతీరాజ్ విజ్ఞాన ప్రచారం

పరిషత్తు ఏర్పడిన వెంటనే పరిషత్తు ఆశయాలు, లక్ష్యాలు వివరించునట్టి చిన్న పుస్తకము తెలుగులో ప్రచురించి రాష్ట్రంలోనిఅన్ని సమితులకు,పంచాయతీలకు పంపబడి బహుళ ప్రచారం గావింపబడినది. ఈ పరిషత్తు అధ్వర్యాన "పంచాయత్" అను తెలుగు మాస పత్రిక ప్రకటింపబడుచున్నది. ఈ పత్రికను రాష్ట్రంలోని అన్ని పంచాయతీలకు, పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు, సెకండరీ పాఠశాలలన్నిటికి, రాష్ట్ర శాసనసభల సభ్యులకు, రాష్ట్రంలోని పార్లమెంటు సభ్యులకు పంపబడుచున్నవి. ఈ పత్రిక ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థలలోగిల సభ్యులకు, ఉద్యోగులకు, కార్యకర్తలకు అవసరమైన విజ్ఞాన ప్రచారం విరివిగా గావించబడుచున్నది. దాదాపు 19 వేల కాపీలు వంచిపెట్టబడుచున్నవి. పరిషత్తు కార్యాలయమునందు పంచాయతీరాజ్‌కు సంబంధించిన ఒక గ్రంథాలయము ఏర్పాటు చేయబడినది. ఇందు పంచాయతీరాజ్‌కు సంబంధించిన ప్రచురణలు అనేకం సేకరింపబడి పాఠకుల సహాయార్థం వినియోగింపబడుచున్నవి.

పంచాయతీరాజ్ సమస్యల పరిష్కారం

పంచాయతీరాజ్ వ్యవస్థల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి ఆ సంస్థలు సక్రమంగా నడుచునట్లు చూచుటకు రాష్ట్ర ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నది. గ్రామ పంచాయతీ పర్యంచులను తొలగించే అధికారం మొదట్లో డిప్యూటీ కలెక్టర్లకు ఇవ్వబడినది. ఇది క్లిష్టమైన అసంతృప్తికి దారితీసినది. ఈ విషయం ప్రభుత్వదృష్టికి తీసికొనిరాబడగా ఇది రద్దు గావింపబడినది. 1964 గ్రామ పంచాయతీ చట్టంలో ఈ అధికారం పంచాయతీరాజ్ కమిషనర్‌కు ఇవ్వబడినది. జ్ఞానుల పునర్విభజన విషయంలో పరిషత్తు ప్రభుత్వమునకు తగు సలహాలనొసగినది. పరిషత్ అధ్యక్షులు (శ్రీ) జలగం వెంగళరావు మండలి ఇందుకుగాను నియమించిన ఉన్నతాధికార సంఘంలో సభ్యునిగా ప్రభుత్వం నియమించింది. పంచాయతీరాజ్ సంస్థలలో పనిచేయు ఉద్యోగుల భవిష్యత్తును భద్రపరచుటకును, ప్రమోషన్‌లకు వీలగునట్లును "పంచాయతీరాజ్" సర్వీస్‌ను ఏర్పాటుచేయవలసినదిగా పరిషత్తులు కోరగా అందుకు ప్రభుత్వం అంగీకరించింది. వాస్తవానికి ఉద్యోగుల సౌకర్యార్థం కన్‌స్యూమర్ల కోఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటు చేయబడినవి. పరిషత్ అభ్యర్థనపై ఈ సొసైటీలు పంచాయతీరాజ్ సంస్థలలో పనిచేసే ఉద్యోగులకుగూడా ఉపయోగపడునట్లు ప్రభుత్వం ఉత్తరువు ఇచ్చినది. స్థానిక సంస్థలలో పనిచేయు ఉద్యోగులకుకూడా 'భారాళమైన పింఛను', గ్రాట్యుటీ నిబంధనలు అమలరించబడేయవలసినదిగా పరిషత్ చేసిన సూచన ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తున్నది మహారాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నట్లు రెవెన్యూ శాఖను పంచాయతీ పరిపాలనలో కలుపుట ఎంతేని అవసరమనియు, పంచాయతీరాజ్ పరిషత్ ద్వారా స్థానిక సంస్థలకు ఫారములు, రిజిస్టర్లు సప్లై చేయబడవలెననియు, రెవెన్యూ బోర్డు సభ్యులు అలా పరిషత్తులను తనిఖీ చేయునపుడు కేవలం ఆఫీసులేగాక జిల్లాలో జరుగు కార్యకలాపాలను కూడా స్వయంగా చూచి తనిఖీ చేసి ప్రజలతో సన్నిహిత సంబంధం పెంచుకొనవలెననియు, పంచాయతీరాజ్ వ్యవస్థకు ఉపయోగపడునట్లు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయవలెననియు, బయస్ యస్ అప్పులనుండి రైతులు తెవులుమందు కొనుటకు అనుమతించవలెననియు, ఉన్నత పాఠశాలల నిర్వహణ విషయంలో గ్రాంటు మంజూరు చేయుటలోను, పరిషత్ వారు అప్పుడప్పుడు గావించు సూచనలు ప్రభుత్వం వారి పరిశీలనలో ఉన్నవి పంచాయతీరాజ్ సంస్థలలో పనిచేయు ఉద్యోగులలో అస్పృశ్యులైనవారికి జిల్లా

ప్రధానుల సమావేశం ప్రకటనలో భారత-పాకిస్తాన్ సమస్యల ప్రస్తావన

స్నేహ పూర్వకంగా పరిష్కారం కాగలవని ఆశాభావం

న్యూఢిల్లీ, జూలై 16

ఇండియా, పాకిస్తాన్ దేశాలు స్నేహపూర్వకంగా ఉభయుల మధ్య సమస్యలను పరిష్కరించుకోగలవని కామన్వెల్త్ ప్రధానుల సమావేశం ఆశాభావం వ్యక్తపరిచింది.

ప్రధానులసమావేశం ముగింపు సందర్భంగా వెలువడిన ప్రకటనలో పై విషయం పేర్కొన్నారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు, భారత ప్రధాని బహిరంగ ప్రకటనలలో వ్యక్తపరచిన స్నేహభావంపట్ల సమావేశం సంతృప్తిని తెలియజేసింది. ఇదే స్నేహభావంతో ఉభయదేశాలమధ్య సమస్యలు పరిష్కారం కావాలని ఆశాభావం ప్రకటించింది.

8 గంటలసేపు సుదీర్ఘ చర్చలు జరిపిన అనంతరం కామన్వెల్త్ ప్రధానుల సమావేశం పై ప్రకటనను రూపొందించింది.

కామన్వెల్త్ ప్రధానుల సమావేశం ముగింపు సందర్భంగా వెలువరించిన ప్రకటనలో ఇండియా-పాకిస్తాన్ సమస్యల ప్రస్తావన తీసుకురావడం ఇదే మొదటి

విద్యా విధానంపై పరిశీలనకు కమిషన్

(పి. పి. నరసింహం)

మైతే ఇంకా ఎక్కువ మంచిగా ఉండేది అని తెలిపారు

1964 మార్చి, అక్టోబరు నెలల మధ్య కమిషన్ తన నివేదిక సమర్పించి వుంటుంది అయితే కొన్ని అంశాలు పరిచయపరిచినన్ను కార్యక్రమాలు మరి నిర్ణీత సమస్యలవుతుంది. ఎన్నికలు, శాంతిభద్రతల నివేదికలను సమర్పిస్తుంది

వయోజన విద్య, వైద్య న్యాయ విద్యల సమస్యలను కమిషన్ పరిశీలించదు కానీ, సమగ్ర పరిశీలనకు అవసరమైనంతవరకు మాత్రం ఈ సమస్యలను పరిశీలించవచ్చు.

అధ్యక్షుడు డాక్టర్ డి యస్ కొఠారీతోపాటు ఈ కమిషన్‌లో ఈ క్రింది వారు సభ్యులుగా వుంటారు

కొంబాయి అంజూమా ఇస్లాం కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. దావూద్. లండన్ యూనివర్శిటీ ఎడ్యూకేషన్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీ హెచ్ యల్ ఎల్విస్ న్యూఢిల్లీలోని అప్లైడ్ మేన్‌పవర్ పరిశోధన సంస్థ డైరెక్టర్ శ్రీ ఆర్. ఏ. గోపాలస్వామి. లండన్‌లోని కామన్వెల్త్ విద్యావ్యవహారాల సమన్వయ విభాగం మాజీ డైరెక్టర్ డాక్టర్ వి. యస్. ఝా, కేంద్ర సచివ విద్యాశాఖ సలహాదారు శ్రీ పి. యస్. కృపాల్ (న్యూఢిల్లీ) రాజస్థాన్ విశ్వవిద్యాలయం పౌరపరిపాలన అర్థిక శాస్త్రాల ప్రొఫెసర్ ఎం. వి. మాథుర్ (జయపూర్) భారత వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ బి. పి. పాల్, (న్యూఢిల్లీ), కర్నాటక్ విశ్వవిద్యాలయ విద్యావిభాగానికి అధిపత్యం వహిస్తున్న కుమారి యస్. పటేకర్ (ధార్వార్) కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం [illegible] అధ్యక్షులు [illegible] ప్రొఫెసర్ [illegible] అధ్యక్షులు [illegible] ప్రొఫెసర్ [illegible] ఆచార్యులు [illegible] కమిషన్ పరిధి [illegible] ఉంటుంది. అయితే [illegible] పరిచయపరిచినన్ను కార్యక్రమాలు [illegible] నిర్ణీత సమస్యలవుతుంది. ఎన్నికలు, శాంతిభద్రతల నివేదికలను సమర్పిస్తుంది

వయోజన విద్య, వైద్య న్యాయ విద్యల సమస్యలను కమిషన్ పరిశీలించదు కానీ, సమగ్ర పరిశీలనకు అవసరమైనంతవరకు మాత్రం ఈ సమస్యలను పరిశీలించవచ్చు.

అధ్యక్షుడు డాక్టర్ డి యస్ కొఠారీతోపాటు ఈ కమిషన్‌లో ఈ క్రింది వారు సభ్యులుగా వుంటారు

కొంబాయి అంజూమా ఇస్లాం కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. దావూద్. లండన్ యూనివర్శిటీ ఎడ్యూకేషన్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీ హెచ్ యల్ ఎల్విస్ న్యూఢిల్లీలోని అప్లైడ్ మేన్‌పవర్ పరిశోధన సంస్థ డైరెక్టర్ శ్రీ ఆర్. ఏ. గోపాలస్వామి. లండన్‌లోని కామన్వెల్త్ విద్యావ్యవహారాల సమన్వయ విభాగం మాజీ డైరెక్టర్ డాక్టర్ వి. యస్. ఝా, కేంద్ర సచివ విద్యాశాఖ సలహాదారు శ్రీ పి. యస్. కృపాల్ (న్యూఢిల్లీ) రాజస్థాన్ విశ్వవిద్యాలయం పౌరపరిపాలన అర్థిక శాస్త్రాల ప్రొఫెసర్ ఎం. వి. మాథుర్ (జయపూర్) భారత వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ బి. పి. పాల్, (న్యూఢిల్లీ), కర్నాటక్ విశ్వవిద్యాలయ విద్యావిభాగానికి అధిపత్యం వహిస్తున్న కుమారి యస్. పటేకర్ (ధార్వార్) కాలిఫోర్నియా



పెప్సు నమ్మదగినది. నొప్పిని నివారించే చర్యను కలిగివున్నది. అందరి కలుపుకరమైన లవిలను కొనండి. అవి గొంతుగ నొప్పి, బ్రోంకైటిస్ మరియు జలుబును గలిగించే క్రిములను నాశనము చేయగలవు. పెప్సు త్వరగా పనిచేసి గెలిగించును.

ఇందులో హానికరమైన ఓషధులు లేవు. పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును. బ్రోంకైటిస్, గొంతుగ నొప్పి, పడిశెము, ఆదిక కఫము, జలుబులు మరియు దగ్గులను త్వరగానివారించును. మంచుల వ్యాపారులందరివద్ద అమ్మబడుతున్నవి.

పెప్సు: పులిపోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

ఆంధ్ర ప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: మోడి అండ్ కో., హైదరాబాద్



మలబద్ధతతో బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? ఆమోఘమైన చికిత్స ఎంతమాత్రము కాలయాపనచేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిణామాలకు దారితీసి-శస్త్ర చికిత్స తప్పనివరిగా అవుతుంది. సకాలంలో హెడన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది సమ్మతమైన ఔషధము మూలశంక విరేచనము, 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసు చేస్తున్నారు. హెడన్‌సా తీవ్రంగా గుదమును రుద్ది బాధను దురదను శమింపచేస్తుంది-విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు. హెడన్‌సాలో ఉండే ఆమోఘమైన మందులు సామర్థ్యంగా గుదాన్ని కలిగించి కక్షశంకలను మాయింపచేసి ఆరోగ్యకరమైన టిస్యూ రంధ్రాల ప్రవృత్తికి సహకరిస్తుంది. గమనించండి. మూలశంకలకు సకాలంలో హెడన్‌సా చికిత్స చేసుకుంటే మున్ముందు శస్త్ర చికిత్స అవసరం ముందదు!

హెడన్‌సాలో మత్తును కల్గించే మందులు ఏమియు లేవు.

అవసరైన జర్మన్ మూలికలు అనుగుణంగా ఇండియాలో వీరికి తయారు చేయబడుతున్నవి.

ది డాలర్ కంపెనీ
337, తంబుచెట్టి వీధి
మద్రాసు-1.

ప్రసిద్ధి పొందిన కెమిస్టు లందరివద్ద లభిస్తుంది.

రైతులకు అమ్మునది పన్ను వసూలు

మచిలీపట్నంలో కలెక్టర్ మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 15

వ్యవసాయదారులకు అమ్మకాలు చేసుకుంటే అమ్మకాలు చేసుకుంటే వ్యవసాయదారులు [illegible] కమిషన్ బడ్జెటు [illegible] పనులు [illegible] కమిషన్ పరిధి [illegible] ధాన్యం [illegible] వందల్యాలలో [illegible] వ్యవసాయదారులు పన్ను వసూలు [illegible] పనులను అడ్డుకుంటలేదని నేడు అసెంబ్లీలో రెవిన్యూ మంత్రి యస్. రామచంద్రారెడ్డి తెలియచేసారు

కృష్ణా జిల్లాలో వ్యవసాయదారులు [illegible] అమ్మకం పన్ను వసూలు [illegible] శ్రీ యస్. పట్టాభిరామారావు [illegible] ఆర్థిక విషయాలశాఖ అధ్యక్షులు శ్రీ జె. పి. నాయుడు (రీవు కమిషన్ మెంబర్ సెక్రటరీగా కూడా వుంటారు) యున్నట్లు ద్వారా మరో ఇద్దరు సభ్యులను చేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు

ఈ క్రింది నలుగురు విదేశీ సలహాదారులు కూడా వుంటారు

సర్ ఎరిక్ ఆష్‌బై (ప్రొఫెసర్ పి. ఎం. యస్. బ్లాకెట్, సర్ విల్లిస్ జాన్సన్ (బిటన్) ప్రొఫెసర్ ఫ్రెడరిక్ హిల్ట్ (అమెరికా): మరి కొందరు విదేశీ సలహాదారులను కూడా తర్వాత ఏర్పాటు చేస్తారు.

విద్యా విధానం సమస్యలపై సమగ్రమైన పరిశీలన జరపడానికి ఇటువంటి కమిషన్ ను నియమించడం ఇదే ప్రథమం. ఇదివరకు రాధాకృష్ణన్ కమిషన్ విశ్వవిద్యాలయ విద్య మీద, మొదలియార్ కమిషన్ సెకండరీ విద్య మీద మాత్రం పరిశీలనలు జరిపాయి

భారతజాతి మహాత్తర సాంప్రదాయాలు మౌలికవిలువలు ఆధారంగా ఆధునిక సమాజానికి అనుగుణమైన విద్యను అందివ్వడమే జాతీయ విద్యా విధానం లక్ష్యమనీ సాంఘిక పరిణామం అర్థశాస్త్రాభివృద్ధులను సాధించడానికి విద్యాభివృద్ధి శక్తివంతమైన సాధనమనీ, అందులోనూ విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలు అత్యంత ప్రధానమైన సాధనాలనీ, ప్రజలకు స్వేచ్ఛ న్యాయం సమానతలను అందించే నూతనసాంఘిక వ్యవస్థను నిర్మించడానికి, సాంప్రదాయక విద్యా విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం తప్ప మరో మార్గంలేదని ఈ కమిషన్‌ను నియమించిన ప్రభుత్వం చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

సమైన ప్రజాస్వామ్య సమాజాన్ని నిర్మించడంలో, జాతీయ సమైక్యతను పెంపొందించడంలోనూ, విద్యారంగం నిర్వహించగల ప్రధాన పాత్రమగురించి ఈ ప్రకటనలో ఉద్ఘాటించారు. జాతి పురోభివృద్ధికీ, సంక్షేమానికి విద్యాభివృద్ధి కీలకమని కూడా ఈ ప్రకటనలో స్పష్టం చేశారు

దేశంలో విద్యారంగంలో అన్ని స్థాయిలలో మౌగణనీయమైనఅభివృద్ధిని సాధించినప్పటికీ, విద్యా ప్రమాణాల అభివృద్ధికి సంబంధించిన విధానాలు కార్యక్రమాలు మాత్రం తృప్తికరంగా అమలు జరగలేదనీ సమస్త మానవాళి ఆకాంక్షి చే ఉత్తమ విద్యావిధానాన్ని రూపొందించేందుకు, విదేశీయులతో సహా అందరు విద్యా వేత్తల విజ్ఞానశాస్త్రవేత్తల అనుభవాలను ఉద్దేశాలను గ్రహించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఈ ప్రకటన తెలియజేసింది.

తిరుపతి ట్రాన్స్‌పోర్టు జనరల్ మేనేజరు సస్పెన్షన్

తిరుపతి జూలై 14

తిరుపతి దేవస్థానం ట్రస్టీ బోర్డు నేటి ఉదయం సమావేశమైనపుడు. ట్రాన్స్‌పోర్టుశాఖ జనరల్ మేనేజరు మోటారు కారుల విడిభాగాలను కొనుగోలు చేసే సందర్భంలో, దేవస్థానాన్ని దగా చేశారనే నేరారోపణలపై శాఖాపరంగా సస్పెండ్ చేయాలని నిర్ణయించారు.

ఈ సందర్భంలో దర్యాప్తు జరిపి ఆయనపై చట్టబద్ధమైన చర్యను తీసుకోవటానికి ఎగ్జిక్యూటివు ఆఫీసరుకు బోర్డు అధికారం ఇచ్చింది.

దేవస్థానం సమాచార కేంద్రాలను కలకత్తా, ఔరంగాబాద్ లతో బాటుమరి కొన్ని ప్రాంతాలలో కూడా నెలకొల్పాలనిబోర్డు నిర్ణయించింది ఇప్పటికే న్యూఢిల్లీ, బొంబాయి, హైదరాబాద్, బెంగుళూరు, మద్రాస్, మంగుళూరు పట్నాలలో దేవస్థానం సమాచార కేంద్రాలు స్థాపించబడినాయి.

జనగామ విశ్వకర్మ సంఘం

జనగామ జూలై 15

ఆగస్టు 12 తేదీలలో జనగామ తాలూకా విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు జరుగుతాయి. ఫిర్కా శాఖలను కూడా నెలకొల్పాలని సంఘం సంకల్పించింది.

రామాయంపేట విద్యార్థిసంఘం

రామాయంపేట జూలై 15

రామాయంపేట విద్యార్థి సంఘం అధ్యక్షుడుగా [illegible] భాగయ్య, ప్రధాన కార్యదర్శిగా వీరసేవారెడ్డి ఎన్నికైనారు.

నగర కార్పొరేషన్ ప్రతిపక్షాల సమావేశం

సమిష్టి కార్యక్రమరచనకై ఉప సంఘం ఏర్పాటు

సికిందరాబాద్ జూలై 14

(ఎ. ఎస్. ఎస్)

ప్రతి పక్షాలు అనుసరించవలసిన సమష్టి కార్యక్రమాన్ని రూపొందించే నిమిత్తం నగర మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికయిన ప్రతిపక్ష సభ్యుల సమావేశం ఏడుగురు సభ్యులతో నిన్న ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది

ఉపసంఘంలోని సభ్యుల పేర్లు శ్రీయుతులు ఇ. వి. పి. పద్మనాభన్, రాధాకిషన్ ఖ్రిస్వాల్, గణేశ్ సింగు, వెంకటేశ్వరరావు, పి. బాలకృష్ణ, జి నరసింగరావు, శ్రీమతి జె ఈశ్వరీబాయి

కంటోన్మెంటులో అక్రమంగా నిర్మించిన 32గుడిసెలు కూల్చివేత

మహిళల ప్రతిఘటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్ జూలై 15

సికిందరాబాద్ వైం డబ్ల్యు. సి. ఎ వెనుక భాగంలో పికెట్ చెరువుగట్టున (బి) 4 భూమిపై అక్రమంగా నిర్మించిన 32 గుడిసెలను నేటి మధ్యాహ్నం మిలటరి ఎస్టేటు కార్యాలయం మావ ర్వైజరు శ్రీ విఠల్ పర్యవేక్షణ క్రింద సికిందరాబాద్ కంటోన్మెంటుబోర్డు పర్యవేక్షణా సిబ్బంది కూల్చివేస్తుండగా క్వార్టర్ లోహియా జీందాబాద్, సికిందరాబాద్ కంటోన్మెంటు బోర్డు జోపడ్డీ (గుడిసెల) సంఘం జిందాబాద్, మా గుడిసెలను కూలివేయవద్దు" అనేనినాదాలు దిక్కులన్నీ పిక్కటిల్లాయి.

జోపడ్డి సంఘ అధ్యక్షురాలు యాభై సంవత్సరాలు వయస్సుగల శ్రీమతి దేవి లక్ష్మమ్మ ముప్పైమంది మహిళలసహకారంతో, తీవ్ర ప్రతిఘటనను జరిపి, బోర్డు సిబ్బంది గుడిసెలను కూల్చకుండా దియటానికి ప్రయత్నం చేశారు. చేతులన్నీ గంభీరమైన నినాదాలతో ప్రతిధ్వనించాయి. మహిళలందరు గునపాలు, కొడవళ్ళు మొదలైన కార్మికుల పరికరాలతో గుడిసెల వంరక్షణకు పూనుకున్నారు.

తిరుమల్ గిరి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (శ్రీ) పి. సత్యనారాయణ బోయిన్‌పల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ ను వెంటతోడ్కొని ఈ సంఘటన జరిగిన ప్రదేశానికి వచ్చి బోర్డు సిబ్బంది గుడిసెలను కూల్చివేయటానికి మహిళలు అవరోధం కల్పించకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

బహిరంగస్థలంలో అక్రమంగా నిర్మించిన 32 గుడిసెలను, బోర్డుసిబ్బంది కూల్చివేశారు

ప్రభుత్వ అధీనంలోని బంజరుభూములను, నివాస ప్రాంతాలుగా మార్చి కంటోన్మెంటు ప్రాంతంలోని ప్రజలకు గృహాలకొరతను తీర్చటానికి. సంయుక్త సోషలిస్టుపార్టి యాజమాన్యంక్రింద జోపడ్డి (గుడిసెల) సంఘం ఈ ఉద్యమాన్ని ప్రారంభించింది.

సోషలిస్టు సొసైటీలను నాలుగవ ప్రణాళికలో చేర్చడానికి కృషి

కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు అసెంబ్లీలో శ్రీ ఎ. సి. ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 15

సోషలిస్టు సొసైటీలను నాలుగవ పంచవర్షప్రణాళికలో చేర్చవలసినదిగా కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో పబ్లిక్ వర్క్స్ శాఖల మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి చెప్పారు

ఈ సొసైటీలకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్ర పరిశ్రమల మంత్రిత్వశాఖ అనుమతి కోరకు గత మే నెలలో పంపడం జరిగినదనీ అనుమతి వచ్చినట్లయితే మంత్రి సమాధానం ఇచ్చారు

ఎ. ఎస్. ఎస్ సంఘం నియమించిన నరసింగరావు సొసైటీల పనితీరు బృందం సోషలిస్టు పార్టీ నాయకులు ప్రభుత్వంతో చర్చలు జరిపినదనీ ఈ ప్రతిపాదనను చేర్చవలసిన అగత్యం గురించి నోట్ చేసినదనీ కూడా మంత్రి తెలియచేశారు

జగయ్యపేట-బోనకల్లు రైలుమార్గం

జగయ్యపేట నుండి ఖమ్మం జిల్లాలోని బోనకల్లువరకు 14 మైళ్ళదూరం బ్రాడ్ గేజ్ రైలుమార్గం నిర్మించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సూచించినదని శ్రీ సర్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా మంత్రి పేర్కొన్నారు ఆంధ్ర దేశ్ మైనింగ్ కార్పొరేషన్ బోనకల్లువద్ద సిమెంటు ఫ్యాక్టరీ నెలకొల్పుతున్నది

ఈ ప్రతిపాదనపై కేంద్ర ప్రభుత్వం నుండి ఇంతవరకు సమాధానం రాలేదనీ, రైలుమార్గం పథకాన్ని కాలువ ప్రణాళికలో చేర్చవలసినదిగా కేంద్రాన్ని గట్టిగా కోరడానికి సంకల్పించినట్టు ఆయన చెప్పారు

కృష్ణానదిపై ప్రాజెక్టును బహుళార్థ సాధక ప్రాజెక్టుగా చేపట్టాలనిమొదట్టు అనుకున్న ప్రతిపాదనకు ఇప్పుడు స్వస్తి చెప్పినట్టు శ్రీ పోతుల గున్నయ్యకు పబ్లిక్ వర్క్స్ మంత్రి తెలిపారు.

ఇప్పుడు నిర్మిస్తున్న రూపంలో ఈ ప్రాజెక్టు నుండి వ్యవసాయ భూములకు నీటి సరఫరా జరగదు ఈ ప్రాజెక్టుపై పని ప్రారంభమైనదనీ, వచ్చే సంవత్సరం డిసెంబర్ నెలలోగా ప్రాజెక్టు నిర్మాణం పూర్తిగావుతుందని భావిస్తున్నట్టు శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు ఈ ప్రాజెక్టుకు 112 లక్షలు వ్యయం కాగలదని అంచనా. వర్తమాన సంవత్సరం బడ్జెట్‌లో 73 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది

అమ్మకం పన్ను ఆదాయం తగ్గుదల

బంగారం కంట్రోలు అమలులోకి వచ్చినతరువాత, అమ్మకం పన్ను రూపంలో వెండి, బంగారం వర్తకుల నుండి వచ్చే ఆదాయం తగ్గిపోయినదని రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి శ్రీ ఎ. పరమేశ్వరరావుకు తెలిపారు

దీనిఫలితంగా రాష్ట్ర ప్రభుత్వానికి కలిగిన నష్టాన్ని గ్రాంటుల రూపంలో భర్తీచేయవలసినదిగా కేంద్రంతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగుతున్నట్టు మంత్రి చెప్పారు

గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల మండి కొన్ని ప్రాంతాలను విడదీసి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా కలదా అన్న ప్రశ్నకు అట్టి ప్రతిపాదనలేదని శ్రీరామచంద్రారెడ్డి జవాబు చెప్పారు.

భోపంపాడు ప్రాజెక్టు ప్రాంతంలో గత సంవత్సరం ఏప్రిల్ నెల తర్వాత లక్ష రూపాయల కంటె ఎక్కువ వ్యయంతో కూడిన నీటి వసరుల పథకాలను ప్రభుత్వం చేపట్టలేదని శ్రీ కె ఎల్. నరసింహారావుకు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తెలియ చేశారు.

బి. డి. ఒ ఆఫీసులో సొమ్ము మాయం

కర్నూలు పట్టణంలో ఆరు క్లబ్బులు కలవనీ, ఇవి అన్నీ రిజిస్టర్ అయినవేనని శ్రీ టి. కె ఆర్. శర్మ ప్రశ్నకు హోంమంత్రి శ్రీ అహమ్మద్ అలీ ఖాన్ జవాబు చెప్పారు. కర్నూలులో రిజిస్టర్ కాని క్లబ్బు ఒక్కటి కూడా లేదని ఆయన చెప్పారు

పట్టణంలో జూదం విపరీతంగా పెరగడానికి ఈ క్లబ్బులు ప్రోత్సహిస్తున్నవా అన్న ప్రశ్నకు లేదని మంత్రి జవాబు చెబుతూ, పోలీసులు ఆకస్మికంగా క్లబ్బులను తనిఖీచేశారని పేర్కొన్నారు.

వెలూరు జిల్లా చేజెర్ల సమితి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కార్యాలయంలో గత ఫిబ్రవరి నెలలో 4.816 రూపాయల మొత్తం మాయమైనదనీ, ఈ సందర్భంలో పోలీసు దర్యాప్తు సాగుతున్నదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య శ్రీ యస్. వేమయ్యకు తెలిపారు.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు డిపార్ట్‌మెంటల్ ఎన్‌క్వైరీ జరుపుతున్నారని కూడా మంత్రి పేర్కొన్నారు.

ప్రతిశాలూకా కేంద్రంలో జిల్లా మునసబు కోర్టులు స్థాపించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని న్యాయ శాఖ మంత్రి శ్రీ బి. సి. పరమేశ్వరరావు శ్రీ ఆనందరావుకు వ్రాతపూర్వకంగా తెలియచేశారు

కేంద్ర పథకం క్రింద స్కాలర్‌షిప్పులు

కేంద్ర స్కాలర్‌షిప్పుల పథకం క్రింద 1963-64 సంవత్సరంలో రాష్ట్రానికి 20,93,500 రూపాయలు కేటాయించారనీ 430 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు మంజూరు చేసారనీ మంత్రి శ్రీ పి. ఉ. సత్యనారాయణకు తెలిపారు

శరణార్థులకు పుష్కరంలో పునరావాసం

తూర్పు పాకిస్తాన్ శరణార్థులలో 2 వేల కుటుంబాలకు రాష్ట్రంలో పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం అంగీకరించినదని శ్రీ ఎ పరమేశ్వరరావు ఇతరులు అడిగిన ప్రశ్నకు రెవిన్యూ మంత్రి జవాబు చెప్పారు

అదిలాబాద్ జిల్లాలోని ఫారెస్టు బ్లాకులలో 12 వేల ఎకరాల విస్తీర్ణంగల భూములను నేర్చ యోగ్యంగా చేయడానికి ఉద్దేశించినపథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదంకోరకు పంపడం జరిగినదని చెప్పారు

కృష్ణానది నుండి పంపింగ్ ద్వారా మంచినీరు సరఫరా చేయడానికి ప్రభుత్వం నుండి ఎట్టి ప్రతిపాదన అందలేదని శ్రీ సర్వేశ్వరరావుకు పబ్లిక్ వర్క్స్ మంత్రి తెలిపారు

చౌక డిపోల ద్వారా 2 లక్షల నష్టం

1959 ఆగస్టు నెల తేదీ మొదలు ఈ సంవత్సరం జూన్ 16వ తేదీ మధ్య కాలంలో చౌక డిపోల ద్వారా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు 2,35,654 రూపాయల నష్టం వచ్చినదని శ్రీ జి. సి. కొండయ్య, ఇతరుల ప్రశ్నకు సమాధానంగా మునిసిపల్ పరిపాలనశాఖ మంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య తెలియచేసారు.

పైలు ద్వారా రవాణా అయిన బియ్యం, గోధుమ [illegible] తరుగుదల సొమ్మును సేల్స్‌మెన్ మరియు [illegible] యోగ్యపరచడం, పప్పు తప్పు గిడ్డంగుల నుండి సరుకు సరిగా సరఫరా కాకపోవడం వల్ల నష్టం ఏర్పడడానికి కారణాలుగా మంత్రి పేర్కొన్నారు.

వ్యవసాయ పనుల లో అనుభవం, వ్యవసాయ రంగం పట్ల అభినివేశం కల అభ్యర్థుల కొరకు వ్యవసాయ కళాశాలలో సీట్లు రిజర్వేషన్ కలదని అవార. వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. బలరామ రెడ్డి శ్రీ జి. సి. కొండయ్యకు తెలిపారు.

కెన్యాటాపై బ్రిటిష్ ఫాసిస్ట్ దౌర్జన్యం

లండన్ జూలై 15 (పి. టి. ఐ)

కెనియా ప్రధాని జోమో కెన్యాట్టా నేడు తమ హోటల్ నుండి మారంబరి భవనానికి వెళ్ళడానికి బయటకు రాగానే బ్రిటిష్ ఫాసిస్ట్ పార్టీ సభ్యుడు ఒకరు అయనపై దౌర్జన్యానికి పాల్పడ్డాడు

కెన్యాటాపై - వ్యక్తి పక్కనుండగా [illegible] బుల్ అడ్డగించాడు. ముగురూ కెన్యాటా కారుపై పడ్డారు. దౌర్జన్యం జరిపిన వ్యక్తిని అరెస్టు చేసారు

ఈ సంఘటన అనంతరం కెన్యాటా తిరిగి హోటల్‌లోకి వెళ్ళిపోయారు

కామన్‌వెల్త్ వ్యవహారాల సమావేశానికి అయన వెళ్ళబోతున్న విషయం పాత్రికేయులకు విదితమే

ఈ సమయ తెలియగానే కామన్‌వెల్త్ సంబంధ శాఖల మంత్రి డంకన్ సాండ్స్ హోటల్‌కి వెళ్ళి తిమ్మప్పకుతరువున సానుభూతి [illegible] తెలిపారు. ఇదివరకు తీవ్రమైన సమయమని బిటిష్ పరిశీలకులు పరిశీలిస్తున్నారు

హోటల్‌కు వెలుపల బ్రిటిష్ ఫాసిస్ట్ పార్టీవారు ప్రదర్శన జరుపుతున్న సమయంలోనే ఈ సంఘటన జరిగింది

కెన్యాటాకు మీ వారి జరిగిలేదని కెన్యా ప్రధాన మంత్రి ప్రతినిధి అన్నారు

ఆతరువాత కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశాలకు కెన్యాటా కారులో వెళ్ళారు.

తాండూరు ఆసుపత్రిలో టి. బి. వార్డు ప్రారంభం

(ఆంధ్రభూమి విలేకరి)

తాండూరు జూలై 15

స్థానిక సివిల్ ఆసుపత్రిలో టి బి వార్డును తెలాంగాణ లేడీ డాక్టర్ కూడా నియమించారు ఆరోగ్యసేవకు అవసరమైన వరికి రాలు సరఫరా కానందువల్ల రోగులు కొంత యిబ్బంది పడిగురి అవుతున్నారు.

స్టోరేజి బ్యాటరీల ఎగుమతి పెంపుదల

న్యూఢిల్లీ జూలై 15

భారతదేశంలో తయారైన స్టోరేజి బ్యాటరీలు 1963లో రూ 4,59,00 విలువగలవని విదేశాలకు ఎగుమతి అయినాయి 1962లో 29,000 విలువగల బ్యాటరీలు ఎగుమతి అయినాయి భారతదేశంలో తయారైన బ్యాటరీలకు [illegible] ఆలర్జీ, కీర్యా లెబరేటరీస్ వైజీరియా ఘాయ్‌లాండ్ దేశములలో మంచి గిరాకీవుంది సామూలు బ్యాటరీలతో పాటు మోటారు సైకిలు బ్యాటరీలు, పెద్దట్రక్కులకు ఉపయోగించే బ్యాటరీలు, యిలా అనేక ఇతర రకాల బ్యాటరీలు యీదేశంలో తయారవుతున్నాయి 1955 లో దేశంలో 2,35,000 బ్యాటరీలు ఉత్పత్తిరాగా 1963లో 3,88,000 ఉత్పత్తి అయాయి.

దక్షిణ రొడీషియాలో ఆఫ్రికన్ల ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యం

కామన్‌వెల్త్ ప్రధానుల సంయుక్త ప్రకటన

లండన్, జూలై 15 (ఎ ఎఫ్ పి)

అత్యధిక సంఖ్యాకవర్గ పాలన ప్రాతిపదికపై దక్షిణ రొడీషియాకు స్వాతంత్ర్యం సిద్ధింపచేయడమే సమస్త అశాంతికి మూలకారణమని కామన్‌వెల్త్ ప్రధానులు సంయుక్తంగా ప్రకటించారు

దక్షిణ రొడీషియాలో నిర్బంధంలో ఉన్న ఆఫ్రికా జాతీయులను యా వన్నిటినీ విడుదల చేయాలని సమావేశ ముగింపు సందర్భంలో నేడు చేసిన సంయుక్త ప్రకటనలో కామన్‌వెల్త్ ప్రధానులు పేర్కొన్నారు.

జాతివివక్షతా విధానానికి స్వస్తి చెప్పవలసినదిగా దక్షిణాఫ్రికాకు కామన్‌వెల్త్ ప్రధానులు నేడు విజ్ఞప్తిచేశారు.

శ్రీమతి సరోజినీదేవికి మెట్టుగూడా పౌరుల అభినందనలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, జూలై 15

ఇతరకమ్మకుంట నియోజకవర్గం నుండి మున్సిపల్ కార్పొరేషన్‌కు సభ్యురాలుగా ఎన్నికైన శ్రీమతి సరోజినీదేవికి మెట్టుగూడా పౌరుల తరపున నేషనల్ సోషలిస్టు క్లబ్ సత్కారం చేసింది.

మెట్టుగూడాలోని ప్రముఖ వ్యక్తులలో ఒకరైన శ్రీ ఎతిరామానుజులు (క్లబ్ అధ్యక్షులు) శ్రీమతి సరోజినీదేవికి స్వాగతం చెప్పి మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించినందుకు ఆమెకు అభినందనలు తెలిపారు.

వివిధ పౌర సమస్యల పరిష్కారానికి శ్రీమతి సరోజినీదేవి కృషి చేయగలరని ఆశిస్తున్నామన్నారాయన.

రాష్ట్ర కార్మికశాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రసంగిస్తూ శ్రీమతి సరోజినిదేవి మున్సిపల్ ఎన్నికలలో గెలుపొందినందుకు ఆమెను అభినందిస్తున్నామన్నారు.

శ్రీమతి సరోజినీదేవి తమకు జరిపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలుపుతూ నాయకుల తోడ్పాటుతో ప్రజల పరిస్థితులను చక్కదిద్దడానికి ప్రయత్నించగలమని అన్నారు.

జమ్మూ నరమేధపు గ్రామాల ప్రజల ధైర్య స్థైర్యాలు

జమ్మూ జూలై 15 (పి. టి. ఐ)

[illegible] పాకిస్తాని సైనికులు [illegible] అకారణంగా కాల్పులు [illegible] టికీ జమ్మూ రాష్ట్ర [illegible] ప్రజలు ధైర్యం చెడకుండా [illegible] ఉన్నారు. భారత [illegible] పాకిస్తాన్ [illegible] దళాలపైనా వారికి అదుపులేని [illegible] విశ్వాసం ఉంది

[illegible] పాకిస్తాన్‌లో [illegible] అనే [illegible] లలో పర్యటించిన [illegible] వెల్లడించిన అభిప్రాయమిది

పాకిస్తాని సైనికుల తీవ్రమైన [illegible] కారణంగా [illegible] అనేక [illegible] తమ వస్తువులు [illegible] ధైర్యంగా [illegible] ఉన్నారు. భారత [illegible] దళాలపైనా వారికి అదుపులేని [illegible] విశ్వాసం ఉంది

[illegible] పాకిస్తాన్‌లో [illegible] అనే [illegible] లలో పర్యటించిన [illegible] వెల్లడించిన అభిప్రాయమిది

పాకిస్తాని సైనికుల తీవ్రమైన [illegible] గ్రామస్థులు విలేకరులకు చెప్పారు

సెంట్రల్ రైల్వే

సప్లయిపరిహారాలకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలకు త్వరితగతిని జవాబులు

పాసునను, పార్సిళ్ళను లారీలు జతచేసి మొదలైనవాటిని రవాణాకో

క్రమశిక్షణా చర్యల విషయంలో పి. సి. సి. లకు సిద్దారెడ్డి హెచ్చరిక

హైదరాబాద్, జూలై 16 (ఎ.ఎన్.ఎస్) కాంగ్రెస్ సభ్యులపై క్రమశిక్షణ చర్యలు గైకొనే విషయంలో డి.పి.సి.సి అధ్యక్షులను ఎ.ఐ.సి.సి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సిద్దారెడ్డి హెచ్చరిక చేసారు.

ఎ.ఐ.సి.సి. రూపొందించిన క్రమశిక్షణా నిర్బంధనల ప్రకారం, డి.పి.సి.ల కార్యవర్గాలే తప్ప అధ్యక్షుడు మాత్రమే గైకొనరాదని అదికూడా దాని పరిధిలోనున్న కమిటీల పైన, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులపైన మరియు పార్లమెంటు సభ్యులపైన మాత్రమే గైకొనాలని కాంగ్రెస్ సంఘం జారీ చేసిన సర్క్యులర్ లో శ్రీ సిద్దారెడ్డి పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్‌వాదులపై క్రమశిక్షణ చర్యలు గైకొన్నట్లు డి.సి.సి అధ్యక్షులు తెలిపడాన్ని పురస్కరించుకొని శ్రీ సిద్దారెడ్డి ఈ సర్క్యులర్ జారీచేసినట్లు తెలుస్తున్నది. వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గైకొన్న అట్టి చర్యపై సంబంధిత ప్రాంతీయసంఘాన్ని అధ్యక్షుడు హయగ్రీవాచారి అత్యంతరం తెలిపారు. వరంగల్ జిల్లాలోని 14 పంచాయతి సమితులలో ఒక్క ఇనుగూరు తప్ప మిగతావన్నీ కాంగ్రెస్ సమర్థయాయని, డి.సి.సి అధ్యక్షుడు ప్రకటించినట్లు కాంగ్రెస్ గెలిచిన సమితులు మాత్రమే కావని శ్రీ హయగ్రీవాచారి అన్నారు.

తీర్పుతిని వివరిస్తూ శ్రీ సిద్దారెడ్డి తమ వ్యాసంలో ఇలా పేర్కొన్నారు. ఎ.ఐ.సి.సి. లేక ఎ.ఐ.సి.సి. అధ్యక్షుడైన కాని పార్లమెంటు లేక శాసనసభ్యుడైన కాని డి.పి.సి.సి. అధ్యక్షుడైన క్రమశిక్షణ చర్యలు గైకొనడం క్రమవిరుద్ధం మాత్రమే అత్యంతరకరం కూడా. క్రమశిక్షణ చర్యలు గైకొనే సందర్భంలో సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గంలోని ఆ శాఖను సంప్రదించాలని డి.సి.సి. అధ్యక్షులకు సూచిస్తున్నాను. పి.సి.సి. క్రమశిక్షణ చర్యలు గైకొనే తుది నిర్ణయం జరిగే ముందు క్రమశిక్షణ చర్యల విషయం పార్టీ అంతర్గత వ్యవహారం కాబట్టి ఈ విషయాన్ని గురించి పత్రికా ప్రకటనలు వెలువడకుండా చూడాలి" అని శ్రీ సిద్దారెడ్డి పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికల సందర్భంలో పట్టభద్రుల పరీక్షలు

న్యూఢిల్లీ, జూలై 15 (పి.టి.ఐ) పంచాయతీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్‌వాదులపై క్రమశిక్షణ చర్యలు గైకొనే విషయంలో డి.పి.సి.సి అధ్యక్షులు తీసుకున్న చర్యలను పురస్కరించుకొని శ్రీ సిద్దారెడ్డి ఈ సర్క్యులర్ జారీచేసినట్లు తెలుస్తున్నది. వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గైకొన్న అట్టి చర్యపై సంబంధిత ప్రాంతీయసంఘాన్ని అధ్యక్షుడు హయగ్రీవాచారి అత్యంతరం తెలిపారు. వరంగల్ జిల్లాలోని 14 పంచాయతి సమితులలో ఒక్క ఇనుగూరు తప్ప మిగతావన్నీ కాంగ్రెస్ సమర్థయాయని, డి.సి.సి అధ్యక్షుడు ప్రకటించినట్లు కాంగ్రెస్ గెలిచిన సమితులు మాత్రమే కావని శ్రీ హయగ్రీవాచారి అన్నారు.

తీర్పుతిని వివరిస్తూ శ్రీ సిద్దారెడ్డి తమ వ్యాసంలో ఇలా పేర్కొన్నారు. ఎ.ఐ.సి.సి. లేక ఎ.ఐ.సి.సి. అధ్యక్షుడైన కాని పార్లమెంటు లేక శాసనసభ్యుడైన కాని డి.పి.సి.సి. అధ్యక్షుడైన క్రమశిక్షణ చర్యలు గైకొనడం క్రమవిరుద్ధం మాత్రమే అత్యంతరకరం కూడా. క్రమశిక్షణ చర్యలు గైకొనే సందర్భంలో సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గంలోని ఆ శాఖను సంప్రదించాలని డి.సి.సి. అధ్యక్షులకు సూచిస్తున్నాను. పి.సి.సి. క్రమశిక్షణ చర్యలు గైకొనే తుది నిర్ణయం జరిగే ముందు క్రమశిక్షణ చర్యల విషయం పార్టీ అంతర్గత వ్యవహారం కాబట్టి ఈ విషయాన్ని గురించి పత్రికా ప్రకటనలు వెలువడకుండా చూడాలి" అని శ్రీ సిద్దారెడ్డి పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికల సందర్భంలో పట్టభద్రుల పరీక్షలు

న్యూఢిల్లీ, జూలై 15 (పి.టి.ఐ) పంచాయతీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్‌వాదులపై క్రమశిక్షణ చర్యలు గైకొనే విషయంలో డి.పి.సి.సి అధ్యక్షులకు ఇచ్చిన సర్క్యులర్ ను పురస్కరించుకొని శ్రీ సిద్దారెడ్డి ఈ సర్క్యులర్ జారీచేసినట్లు తెలుస్తున్నది. వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గైకొన్న అట్టి చర్యపై సంబంధిత ప్రాంతీయసంఘాన్ని అధ్యక్షుడు హయగ్రీవాచారి అత్యంతరం తెలిపారు. వరంగల్ జిల్లాలోని 14 పంచాయతి సమితులలో ఒక్క ఇనుగూరు తప్ప మిగతావన్నీ కాంగ్రెస్ సమర్థయాయని, డి.సి.సి అధ్యక్షుడు ప్రకటించినట్లు కాంగ్రెస్ గెలిచిన సమితులు మాత్రమే కావని శ్రీ హయగ్రీవాచారి అన్నారు.

తీర్పుతిని వివరిస్తూ శ్రీ సిద్దారెడ్డి తమ వ్యాసంలో ఇలా పేర్కొన్నారు. ఎ.ఐ.సి.సి. లేక ఎ.ఐ.సి.సి. అధ్యక్షుడైన కాని పార్లమెంటు లేక శాసనసభ్యుడైన కాని డి.పి.సి.సి. అధ్యక్షుడైన క్రమశిక్షణ చర్యలు గైకొనడం క్రమవిరుద్ధం మాత్రమే అత్యంతరకరం కూడా. క్రమశిక్షణ చర్యలు గైకొనే సందర్భంలో సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గంలోని ఆ శాఖను సంప్రదించాలని డి.సి.సి. అధ్యక్షులకు సూచిస్తున్నాను. పి.సి.సి. క్రమశిక్షణ చర్యలు గైకొనే తుది నిర్ణయం జరిగే ముందు క్రమశిక్షణ చర్యల విషయం పార్టీ అంతర్గత వ్యవహారం కాబట్టి ఈ విషయాన్ని గురించి పత్రికా ప్రకటనలు వెలువడకుండా చూడాలి" అని శ్రీ సిద్దారెడ్డి పేర్కొన్నారు.

జర్నలిజంలో పట్టభద్రులకు బహుమతులు

హైదరాబాద్, జూలై 16 ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జర్నలిజం పట్టభద్ర పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులలో ప్రథమ స్థానం అలంకరించిన శ్రీ నిలోఫర్ తెల్లపుకు పోలాబల్లాఖాన్ స్మారక పతకం బహూకరించబడింది.

ఈ పతకాన్ని ఏర్పాటు చేసిన భాసా నుబ్బారావు స్మారక బహుమానం శ్రీ పి.ఎస్. ప్రసాదికు లభించింది.

నేడు ప్రకటించిన జర్నలిజం పట్టభద్ర పరీక్షలలో ముగ్గురు విద్యార్థులు మొదటి తరగతిలోను ముగ్గురు రెండవ తరగతిలోను ఉత్తీర్ణులైనారు. మూడవ తరగతిలో కూడా ముగ్గురు విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు.

ఎస్.ఎస్.పి లక్ష్యంపై ప్రేమ్‌భాసిన్ వివరణ

న్యూఢిల్లీ, జూలై 15 సంయుక్త సోషలిస్టుపార్టీ ఆశయం కేవలం కాంగ్రెస్‌ను రూపుమాపటం కాదని నేడు ఇక్కడ సంయుక్త సోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రేమ్‌భాసిన్ చెప్పారు.

"ప్రజాస్వామ్య, శాంతియుత మార్గముల ద్వారా సోషలిస్టు సమాజాన్ని స్థాపించటమే సంయుక్త సోషలిస్టుపార్టీ ఆశయం" అని ఆయన అన్నారు. మావాడు తోటి మావవుణ్ణి, ఒక దేశం మరొక దేశాన్ని సాధించకంగాను, రాజకీయంగాను, ఆర్థికంగాను, దోచుకొనటానికి అతీతమైన స్థాయిలో సోషలిస్టు సమాజం స్థాపించబడుతుందని ఆయన చెప్పారు.

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలో అధికోత్పత్తి

న్యూఢిల్లీ, జూలై 15 (పి.టి.ఐ) దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం యీ సంవత్సరం మొదటి ఆరునెలలలోను, మొత్తం 3,84,619 టన్నుల దుక్క ఇనుమును, 5,18,474 టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసింది.

గత సంవత్సరం రెండవ అర్ధభాగంలోని ఉత్పత్తికన్నా 50 వేల టన్నుల దుక్క ఇనుమును 84 వేల టన్నుల ఉక్కును అధికంగా ఉత్పత్తి చేసింది.

కళాశాలల ఫీజులను బ్యాంకులో చెల్లించే విధానం అమలు

హైదరాబాద్, జూలై 16 ఉస్మానియా యూనివర్సిటీ కళాశాలలు అనుబంధ కళాశాలల విద్యార్థులు ఇకమీదట తమ ట్యూషన్ ఫీజు పరీక్ష ఫీజు, ఇతర చిల్లర ఫీజులు నాన్ - యూనివర్సిటీ ఫీజులన్నిటిని తమతమ కళాశాలల్లో కాకుండా హైదరాబాద్ స్టేట్ బ్యాంకులో గాని, దాని బ్రాంచిలలో కాని కట్టవలసి వుంటుంది.

ఆయా కళాశాలల్లో ఈ ఫీజులను వసూలు చేయడం కాదుకు సంబంధించిన లెక్కలను తయారుచేయడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులనిర్మూలించ ఈ విధానాన్ని అనుసరించవలసిన నిర్ణయించారు.

బ్యాంకులో ఈ ఫీజులను చెల్లించడానికి వివిధ ఫీజులకు వివిధ రంగులలో చలాన్ ఫారాలను ముద్రించి వుంచుతారు ఈ ఫారాలు, ఆంధ్ర స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలలోనూ, కళాశాలలలోనూ లభ్యమవుతాయి.

విద్యార్థులు మూడు రసీదులను ఎంపి సొమ్మును బ్యాంకులో చెల్లించాలి మొదటి రెండు చలాన్లను తిరిగి తీసుకొని, యూనివర్సిటీ చలాన్‌ను అడ్మిషన్ ఫారంతో కాని, పరీక్ష ఫారంతో కాని అవసరమైన మరో ఫారంతో కాని జతపరిచి, విద్యార్థులు తాము చదివే కాలేజీ హాస్టలు, పరీక్షా విభాగం, లేక యూనివర్సిటీ కార్యాలయానికి కాని అందజేసి, ఒరిజినల్ చలాన్‌ను తమ దగ్గరే వుంచుకోవాలి.

ఉపాధ్యాయ అభ్యర్థులు తమ పరీక్ష ఫీజు చలాన్ల ద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచిలో జమకట్టి దరఖాస్తుఫారాలో, యూనివర్సిటీ చలాన్‌ను జతపరిచి యూనివర్సిటీ పరీక్షల కంట్రోలర్‌కు పంపించాలని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రకటించారు.

మోమిన్ పేట హైస్కూలు విద్యార్థి సంఘం ఎన్నికలు

మోమిన్ పేట, జూలై 16 స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి అధ్యక్షుడుగా శ్రీ ఆర్. రామకృష్ణయ్య, కార్యదర్శిగా శ్రీ ఎస్ షఫీబుద్దీన్, సాంస్కృతిక కార్యదర్శిగా శ్రీ యం. రామకృష్ణయ్య, క్రీడా కార్యదర్శిగా యం.డి. ఎస్ జాలీ పాషా ఎన్నికయ్యారు. శ్రీ వై. శంకర్ రావు ఉపాధ్యాయ సలహాదారుగా ఉంటారు.

రామగుండం థర్మల్ కేంద్ర నిర్మాణంలో 'మందకొడితనం'

డాక్టర్ కె. యల్. రావు అభిప్రాయం

విజయవాడ జూలై 15 (పి.టి.ఐ) రామగుండం థర్మల్ కేంద్రం నిర్మాణం "చాలా మందకొడిగా" సాగుతున్నట్టు కేంద్రఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టర్ కె.యల్. రావు పేర్కొన్నారు.

రామగుండం, కొత్తగూడెం థర్మల్ కేంద్రాలను డాక్టర్ కె. యల్. రావు గత అదివారంనాడు తనిఖీచేసివచ్చారు.

రామగుండం వద్ద విద్యుదుత్పాదన 1967లోగా పూర్తికాగలదనీ, అంతకు ముందుగానే పాక్షికపద్ధతిలో పని చేయటం కైగొనవలసి ఆయన అన్నారు.

కొత్తగూడెం వద్ద 120 మెగావాట్ల థర్మల్ కేంద్ర నిర్మాణం జరుగుతున్నదనీ, అంతపాటువంటి రెండవ విభాగం కూడా మంజూరైనదనీ, అక్కడ లభ్యమయ్యే బొగ్గు నీరు కృష్ణా 10 లక్షల కిలోవాట్ల విద్యుదుత్పాదక కేంద్రం ఏర్పాటు చిట్టచివరకు జరగగలదని ఆయన వివరించారు.

డాక్టర్ కె.ఎల్. రావు కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌కు రాక

కొత్తగూడెం, జూలై 15 ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ కేంద్ర మంత్రి డాక్టర్ కె.ఎల్ రావు ఆంధ్ర ప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు వైస్ చైర్మన్ శ్రీ కె.వి. నరసింగరావుతో కూడా కలిసి వచ్చి మొన్నటి రోజున కొత్తగూడెం వద్ద నిర్మిస్తున్న థర్మల్ పవర్ స్టేషన్‌ను దర్శించారు. ఈ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన వివిధ సమస్యలను గురించి కేంద్రమంత్రి ఇక్కడి ఇంజనీర్లతో చర్చలు జరిపారు.

ఒక్కొక్కటి 60 మెగావాట్ల విద్యుచ్ఛక్తిగల నాలుగు యూనిట్లు కొత్తగూడెం థర్మల్ స్టేషన్‌కు ఏర్పాటు చేయబడుతాయి. తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో రెండు యూనిట్లు, మిగతా రెండు యూనిట్లు చతుర్థ ప్రణాళికా కాలంలోను పనికొల్పబడుతాయి.

డాక్టర్ రావు, కె.వి.నరసింహారావు పాల్గొంటం తంలో జరుగుతున్న నిర్మాణ కృషిని పరిశీలించారు. పవర్ స్టేషన్‌కు కావలసిన నీటిని ఈ ప్రాజెక్టు సరఫరా చేస్తుంది.

రాష్ట్రంలో నెమళ్ళ వేటపై నిషేధం

(ఆంధ్రభూమి ప్రతినిధి) హైదరాబాద్, జూలై 15 నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో భారతదేశజాతీయపక్షిగా గుర్తించిన నెమలి ప్రస్తుతి వచ్చింది.

అటవీశాఖమంత్రి తరపున పల్లిక్ పర్యటనమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఒక ప్రశ్నకు జవాబుచెబుతూ దేశజాతీయ చిహ్నంగా నెమలిని గుర్తించారని అన్నారు. ఈ చిహ్నంగాలను బాధలనుండి రక్షించడానికై తగు చర్యలు తీసుకోవలసిందని అటవీశాఖవారు అందరికీ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారాయన. ఈ సందర్భంలో వచ్చిన అనుబంధ ప్రశ్నకు మంత్రి జవాబు చెబుతూ ఆంధ్రప్రాంతంలో నెమళ్ళను రక్షిత చిహ్నంగాలుగా ప్రకటిస్తూ వాటిని చంపడాన్ని నిషేధించడం జరిగిందన్నారు. తెలంగాణా ప్రాంతంలో ప్రతిసంవత్సరం ఏప్రిల్ 1వ తేదీనుండి సెప్టెంబర్ 30వ తేదీవరకు గల మధ్యకాలంలో నెమళ్ళను చంపడానికి అనుమతించడం ఉన్నదన్నారు. రాష్ట్రంలో నెమలిని చంపడానికి పూర్తిగా నిషేధించేందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకొంటున్నట్టు ఆయన చెప్పి ముగించారు.

"నెహ్రూ" ఫొటోల ప్రదర్శన

హైదరాబాద్, జూలై 15 జవహర్ లాల్ నెహ్రూ ఛాయాచిత్రాల ప్రదర్శనను హైదరాబాదు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రేపు ఇబ్రహీం పట్నం స్థానిక సమాచార కేంద్రంలో జూలై 21, 22వ తేదీలలో హయాత్ నగర్‌లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంలో నెహ్రూ అంతిమ క్రియలకు సంబంధించిన చలనచిత్రాన్ని కూడా చూపుతారు.

దోనుకల్ జవహర్ యువజన సంఘం

అర్మూరు, జూలై 15 అర్మూరు తాలూకా దోనుకల్ గ్రామంలోని యువజన సంఘ సభ్యులు ఈ నెలలో సమావేశమై జవహర్ లాల్ నెహ్రూ స్మారక చిహ్నంగా సంస్థకు పేరును జవహర్ యువజన సంఘంగా మార్చివేశారు.

జవహర్ యువజనసంఘ అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీయుతులు బి. సత్యారెడ్డి, యల్. భూపతిరెడ్డి ఎన్నికైనారు నెహ్రూ అస్తమయానికి సంతాపసూచకంగా సమావేశ సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనాన్ని పాటించారు.

స్థానిక జవహర్ యువజన సంఘ సభ్యులు ఈ నెల 10వ సమావేశమై డాక్టర్ ఎస్. యం. జయసూర్య మృతికి సంతాపం ప్రకటించారు.

శ్రీ బి. భూమారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. సంతాప తీర్మానమీటి సభ్యులు కూడ సమావేశానికి హాజరైనారు.

మోత్కూరు పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై దౌర్జన్యం

మోత్కూరు జూలై 15 మోత్కూరు జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇటీవల పట్టణంలో ఇంటికి వెడుతుండగా ఆయనపై కొందరు రౌడీలు దౌర్జన్యం చేసారనీ ఉపాధ్యాయునిపై ఇలా దౌర్జన్యం జరగడం అత్యంత విచారకరమనీ తెలిపారు. ఉపాధ్యాయులపై దౌర్జన్యాలు జరగకుండా నివారించడానికి గాను అధికారులు తగిన కల్పించాలని మోత్కూరు సమితి ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కాకినాడ పట్టణ పారిశుద్ధ్యం దిగజారుతున్న పరిస్థితి

(ఆంధ్రభూమి విలేఖరి) కాకినాడ జూలై 15 కాకినాడ పట్టణంలో పారిశుద్ధ్యం నానాటికి దిగజారిపోతున్నదని ప్రజలు ఆందోళన చెస్తున్నారు మంచినీళ్ళు బురదగా ఉంటున్నాయి. త్రాగటానికి పరఫరా చేస్తున్న నీళ్ళలో క్లోరిన్ కూడా కలుపుతున్నట్టు లేదు పట్టణంలో ఈగల బెడద ఎక్కువగా ఉంది. చిన్న పిల్లల గాస్ట్రో ఎంటెరిటిస్, అజీర్ణ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్నాయి.

తాండూరులో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నియామకానికై అభ్యర్థన

(ఆంధ్రభూమి విలేఖరి) తాండూరు జూలై 15 తాండూరు టౌన్ కౌన్సిల్ సమావేశం శ్రీ చంద్రశేఖర్ అధ్యక్షతన యిటీవల జరిగింది ఆహారంలో కల్తీ ఎక్కువగా ఉంటున్నందువల్ల దానిని నిరోధించడానికి తాండూరులో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌ను నియమించాలని శ్రీ హమీద్ అబ్దుల్ ఖాన్ విజ్ఞప్తి చేశారు.

హష్మత్ పేట పంచాయితీ కార్యాలయం ప్రారంభోత్సవం

రాజేంద్రనగర్, జూలై 18 రాజేంద్రనగర్ పంచాయతీసమితికి చెందిన హష్మత్ పేట గ్రామ మాతృ పంచాయతీ కార్యాలయానికి ఇటీవల ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంలో నూతన సర్పంచ్ శ్రీ టి. లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ యస్. బంగారయ్య, వి. యల్. దత్తయ్య, శ్రీ వి. శేషన్న ప్రసంగించారు.

చక్కెరకోటాలో కోత పట్ల మిఠాయి దుకాణాల యజమానుల ఆందోళన

హైదరాబాద్, జూలై 16 (ఎ.ఎన్.ఎస్) నగరంలో మిఠాయి దుకాణాలకు ఈ నెల ఒకటవ తేదీనుండి చక్కెర కోటాలో మరి 20 శాతం కోత విధించబడుతుందని వారిలో తీవ్ర ఆందోళన బయలుదేరింది.

దాదాపు నెలల క్రితం చక్కెర కోటాలో 20 శాతం కోత విధించారనీ, ఇప్పుడు తిరిగి కొత్తగా 30 శాతం కోతతో తమ కోటా సగానికి సగం తగ్గిపోయిందని వారు చెబుతున్నారు.

నగరంలో మిఠాయి తయారుచేసే దుకాణాలు 30 ఉన్నాయనీ, వాటిలో మొత్తం 2 వేల మంది పనివారు ఉన్నారని పేర్కొంటున్నారు.

చక్కెర కోటాలో కొత్తగా ఈ కోత ఫలితంగా, వందలాది పనివారలు నిరుద్యోగులు కాగలరనీ, మెమిస్లకు పనికిరాదని చెబుతున్నారు.

కోతను ఉపసంహరించవలసినదిగా విజ్ఞప్తి చేసే నిమిత్తం మిఠాయి దుకాణాల యజమానుల సంఘం తరపున ఒక ప్రతినిధి వర్గం ప్రభుత్వాధికారులను కలుసుకుంటారు.

ప్రదేశ్ ఆయుర్వేద పోస్టుగ్రాడ్యుయేట్లసంస్థ ఏర్పాటు

హైదరాబాద్, జూలై 15 ఈ నెల 8వ తేదీన ఇక్కడ గౌలిపురాలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేదఉన్నత పట్టభద్రుల ప్రథమ సమావేశానికి శ్రీ వి. రంగాచార్యులు అధ్యక్షత వహించారు రాష్ట్రంలో ఆయుర్వేదఅభివృద్ధి ఆయుర్వేద వైద్యశాస్త్ర పరిశోధనా పక్షపాత గురించి శ్రీ బి. బి. రావు సమావేశంలో ప్రసంగించారు ఆయుర్వేద వైద్యశాస్త్ర అధ్యయనం ఆయుర్వేద వైద్యుల హక్కుల పరిరక్షణ మొదలైన వాటిపై సమావేశ సభ్యులు చర్చలు జరిపారు

ఈ విషయాల కొరకు కృషి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద పోస్టుగ్రాడ్యుయేట్ల సంఘమును ఈ కార్యవర్గం సమావేశం ఏర్పాటుచేసింది

అధ్యక్షుడుగా డా. బి. యస్. సుబ్బారావు, వైద్య శాఖాధికారి, ఇండియన్ మెడిసిన్ డిస్పెన్సరీ రిజిస్ట్రేషన్ బోర్డు రంగాచార్యులు ప్రధాన కార్యదర్శులు, శ్రీయుతులు సి. శేషిరెడ్డి, వి. నరసింహారావు కోశాధికారి డా. ఇందిర దేవి శర్మ, [illegible] సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. సమావేశం ముగిసింది.

చాగ్లా, క్రుశ్చేవ్‌ను కలుసుకునే సూచన

న్యూఢిల్లీ, జూలై 16 (పి.టి.ఐ) రేపు మాస్కోకు బయలుదేరి వెడుతున్న కేంద్ర విద్యామంత్రి పోలియట్ పత్రికా శ్రీ క్రుశ్చేవ్‌ను కలుసుకొంటారని తెలుస్తున్నది. కాశ్మీర్ పై భద్రతామండలిలో రష్యా యిస్తున్న మద్దతుకు శ్రీ చాగ్లా కృతజ్ఞత తెలియచేస్తారని అనుకొంటున్నారు.

విద్యామంత్రి రష్యాలో ఏడు రోజులపాటు పర్యటిస్తారు విద్యామంత్రి కార్యదర్శి శ్రీ పేర్కొన్నారు. ఆయన వెంటనే కార్యదర్శి శ్రీ కె. యస్. సంపత్‌కూడా ఆయన వెంట వెళ్తున్నారు. శ్రీ చాగ్లా ఈ నెల 27వ రష్యానుండి బల్గేరియా వెళతారు ఆగస్టు 1వ సోఫియానుండి వీరు ట్రాన్సిట్ ద్వారా లండాయి చేరుకుంటారు.

రష్యా ఉన్నత విద్య, సాంస్కృతిక శాఖల మంత్రి ఇటీవలనే భారతదేశం పర్యటించి వెళ్లారు

శ్రీ చాగ్లా రష్యాలో విజ్ఞాన సాంకేతిక శాస్త్రాల బోధనా విధానాల గురించి, పోస్టుద్వారా జరిగే విద్యా బోధనల గురించి ప్రత్యేకంగా పరిశీలిస్తారు. మాస్కో, లెనిన్‌గ్రాడ్, ఆస్కెంట్ సామర్ ఖండ్‌లలోని విద్యాసంస్థలను కూడా ఆయన సందర్శిస్తారు.

ఉపాధ్యాయునిపై దౌర్జన్యం చేసిన నేరంపై ఇద్దరి అరెస్టు

(ఆంధ్రభూమి విలేఖరి) భువనగిరి జూలై 15 గత 11వ తేదీన స్థానిక ఉపాధ్యాయుడొకరిపై దౌర్జన్యంచేసిన నేరానికాగాను లక్ష్మీనారాయణ, పాండు అనే ఇద్దరిని పర్కిల్ ఇన్‌స్పెక్టర్ అరెస్టుచేసి కోర్టులో హాజరుపరిచారు

రిటైరైన ఉపాధ్యాయులకు సన్మానం

వాగ్రాలపేట జూలై 15 ఇటీవల పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు శ్రీ వై. యస్. శామ్యూల్ శ్రీమతి సి. పద్మావతమ్మగార్లకు కడప అర్బన్ పరియా టి. ఎ. సెంటర్ ఎస్సీ యేషన్ అధ్యక్షుడు ఇటీవల సన్మానం జరిగింది. శ్రీ వి. వి. కొండారెడ్డి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ పార్థసారథి సన్మాన పత్రం చదివారు.

అంతారంలో పాత నేరస్థుని హత్య: 13మంది అరెస్టు

(ఆంధ్రభూమి విలేఖరి) విశాఖపట్నం, జూలై 15 విశాఖపట్నం జిల్లాలోని అంతారం గ్రామంలో పాత నేరస్థుడు నాగయ్య అనే వ్యక్తిని హత్యచేసిన సందర్భంలో 13మందిని అరెస్టుచేసినట్టు విశాఖపట్నం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టరు తెలిపారు.

అనిరెడ్డి అనేవ్యక్తి ఎడ్లను నాగయ్య అపహరించి, సర్దార్ నగర్ మార్కెట్‌లో విక్రయించి, వస్త్రగ్రామానికి తిరిగివచ్చిన తరువాత అతనిని హత్యచేసినట్టు తెలుస్తోంది.

అరెస్టుచేసిన 13మందినివిశాఖపట్నం మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీమతి దయాదేవి ముందు హాజరుపరిచారు.

విజయవాడ రేట్ పేయర్స్ ఎసోసియేషన్ ఎన్నికలు

(ఆంధ్రభూమి ప్రతినిధి) విజయవాడ, జూలై 15 విజయవాడ రేట్ పేయర్స్ ఎసోసియేషన్ సర్వసభ్య సమావేశం స్థానిక అరండల్ పేటలో యిటీవల జరిగింది.

జవాహర్ లాల్ నెహ్రూ, కె.రుక్మాంగదరావు, జి. హనుమంతరావు మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ తీర్మానాలు చేశారు.

ఎసోసియేషన్ నిబంధనావళికి సవరణలను ఆమోదించారు. ఆ తరువాత గవర్నింగు బాడీ ఎన్నికలు జరిగాయి.

శ్రీ గుడివాడ పేర్రాజు అధ్యక్షుడు; డాక్టర్ కళాసుబ్రహ్మణ్యం, శ్రీ ఎం.వి. శివశర్మ ఉపాధ్యక్షులు; శ్రీ తేలుగుంట్ల విశ్వనాథరావు ప్రధాన కార్యదర్శి; శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు, శ్రీ పి.పి. రావు సత్యనారాయణ సహకార్యదర్శులుగా ఎన్నికైనారు.

వివిధ వార్డులనుండి పర్కింగుకమిటీకి యీ దిగువ సభ్యులు ఎన్నికైనారు. శ్రీయుతులు మల్లాది వెంకటకుటుంబరావు, చిరుకూరు సుబ్రహ్మణ్యం, బి. కొండలరావు జేబు వెంకయ్యబాయుడు, తేలుగుండ్ల వెంకటేశ్వరరావు, ఎన్. నాగభూషణరావు, వి. పోతన్న, జనవ అప్పలస్వామి, కొప్పురావూరిసత్యనారాయణ, డాక్టర్ టి. సూర్యప్రకాశరావు, శాకరపర్తి భావన్నారాయణ, నిడుముక్కల శ్రీరామమూర్తి, ఎ. తీప్ సాహెబ్, అసీఫ్ పాషా, మల్లాది హరినారాయణ, కూము అదినారాయణ, కోట కృష్ణానందం, పోతుకూచి సుబ్రహ్మణ్యం. వై. వి. రాఘవరావు నాయుడు, కాడంకి లక్ష్మీనారాయణ, డాక్టర్ గూడూరు సత్యశ్రీనాయ, పొట్టి సత్యనారాయణ, అంగా రామమూర్తి, భాగవతుల రామచంద్రశాస్త్రి, మల్లెల శ్రీరామమూర్తి, లోడపాటి సుబ్బారావు, మిద్దె రామకృష్ణారావు, కూసల పూర్ణచంద్రరావు, డాక్టర్ విష్ణువర్ధన రావు, గోపు శేషాచలం.

ఆహార కల్తీనిరోధక చట్టం సవరణవల్ల వర్తకుల ఇబ్బందులు

కేంద్రమంత్రికి కిరాణా చిల్లర వర్తకుల మెమొరాండం

గుంటూరు, జూలై 15 గుంటూరు కిరాణా చిల్లర వర్తకుల సంఘ అధ్యక్షుడు ఈ నెల 10వ స్థానిక వాణిజ్య మండలి కార్యాలయ భవనంలో జరిగిన సభలో కేంద్ర సరఫరా శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యకు ఆహార కల్తీనిరోధక చట్టం సవరణ దృష్ట్యా చిల్లర వ్యాపారస్తులు ఎదుర్కొనగల ఇబ్బందులను సమస్యలను వివరిస్తూ వాటి నివారణకు అవసరణయోగ్యమైన సూచనలుచేస్తూ ఒక మెమొరాండాన్ని సమర్పించారు శ్రీ రాఘవపూర్ సభ్యులు రాష్ట్ర అధ్యక్షుడు సభా భాగా కిరాణా చిల్లర వర్తకుల సంఘ అధ్యక్షులు శ్రీ పచ్చి పులుసు సుబ్రహ్మణ్యం, శ్రీ మద్దసుందరం సభలో ప్రసంగించారు మెమొరాండంలో పొందిన అంశాలను పరిశీలించాలనీ కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య తెలియజేసారు శ్రీ నాగేటి సత్యనారాయణ రావు వందన సమర్పణ చేసారు

విశాఖపట్నం సదనంలో విద్యుదుత్సవం

(ఆంధ్రభూమి విలేఖరి) విశాఖపట్నం జూలై 15 ఈ నెల 10వ తేదీ నుండి ఢిల్లీలోని విశాఖపట్నం సదనంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. విశాఖపట్నం జిల్లా కలెక్టర్ దర్శనాన్ని చేస్తున్నారు.

బొకారో ఉక్కు ఫ్యాక్టరీకి స్థలం

న్యూఢిల్లీ, జూలై 16 ఉక్కు యంత్రాగారం నిర్మించటానికిగాను బీహార్ ప్రభుత్వం, బొకారో స్టీల్ లిమిటెడ్ సంస్థకు, 7,500 యకరాల స్థలాన్ని ఇచ్చింది. ఈ యంత్రాగార స్థాపనకూ, అ చుట్టూ బస్తీ ఏర్పాటుకూ, నిర్వహణకు కావ్యాలయాలనికి సుమారు 46,000 యకరాలభూమి అవసరమవుతుంది.

బొకారో స్టీల్ లిమిటెడ్ సంస్థకోసం రాష్ట్రప్రభుత్వ